

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 15-6-2025 పేజీలు: 17





## అక్టోబర్‌లో విశాఖ రైల్వేస్టేషన్ పునర్నిర్మాణం

- 2027 మే నాటికి పూర్తి చేయాలని డీపీఆర్
- 14 ప్లాట్‌ఫారాలకు పెరగనున్న ఆధునిక స్టేషన్
- కాంట్రాక్టర్ కేసుతో ఆగిన అభివృద్ధి పనులు
- ఎట్టకేలకు కోర్టులో వ్యాజ్యం పరిష్కారం
- కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు

**(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో)**

విశాఖపట్నం రైల్వేస్టేషన్ పునర్నిర్మాణానికి ఏర్పాట్లు శర వేగంగా సాగుతున్నాయి. గత కొంత కాలంగా వెంటాడుతున్న న్యాయ సంబంధ వ్యాజ్యాలన్నీ సమసిపోవడంతో తాజా పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం కూడా పరిష్కారమైంది. కొత్త కాంట్రాక్టర్‌కు సైతం బాధ్యతలు అప్పగించారు. వచ్చే అక్టోబరు మాసం నుంచి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ నుంచి 18 నెలల్లో అంటే 2027 మే నాటికి పనులు పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకనుగుణంగా కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారుల మధ్య ఒప్పందాలు జరిగాయి. ఆధునిక రైల్వే స్టేషన్ డీపీఆర్ కూడా సిద్ధం కావడంతో అందుకు తగ్గట్టుగానే నూతన భవన నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని భావిస్తున్నారు.

విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు అయిన తర్వాత విశాఖ రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరించాలని భారతీయ రైల్వే గుర్తించింది. అందుకు తగ్గట్టుగా ఆధునికీకరించి అభివృద్ధి చేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ 2022లో నిర్ణయించింది. రైల్వే ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఆర్ఎల్‌డీఏ) ఈ బాధ్యత తీసుకుంది. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం నిర్వహించి ఏ తరహాలో అభివృద్ధి చేయాలనుకుంటున్నదీ వివరించింది. ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు చేసింది. నవంబరు రెండో తేదీన ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 36 నెలల్లో పూర్తిచేయాలనేది ఒప్పందం. అంటే అన్నీ సవ్యంగా జరిగితే ఈ ఏడాది నవంబరుకు ఈ ప్రాజెక్టు పూర్తి కావలసి ఉంది. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కనస్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో ఈ కాంట్రాక్టును ఇచ్చారు. అయితే కాంట్రాక్టర్‌కు, ఆర్ఎల్‌డీఏకు మధ్య విభేదాలు వచ్చాయి. దాంతో వారు కోర్టును ఆశ్రయించారు. ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయాయి. జ్ఞానాపురం వైపు ఆగిన పనులు స్పష్టంగా (తరువాయి 2వ పేజీలో)

### రేపు విశాఖలో సీఎం

## చంద్రబాబు పర్యటన



**విశాఖపట్నం, జూన్ 14, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమ వారం విశాఖకు రానున్నారు. యోగా దినోత్సవానికి సంబంధించి విశాఖ బీచ్ రోడ్డులో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించనున్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్నందున బీచ్ రోడ్డులోని కాళీ మాత గుడి నుంచి పార్కు హోటల్ వరకూ ప్రధాన వేదికగా గుర్తించారు. అక్కడ జరిగే యోగా దినోత్సవ ఏర్పాట్లను సీఎం చంద్రబాబు పర్యవేక్షించనున్నారు. ఆ రోజు ఉదయం 11.15 నుంచి 11.40 గంటల వరకూ బీచ్ రోడ్డులో సీఎం పర్యటించనున్నారు. అనంతరం ఏయూ ఇంజనీరింగ్ మైదానాన్ని పరిశీలించనున్నారు. అక్కడి నుంచి నోవాటెల్‌కు వెళ్లి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు పీఎం పాలెంలోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్‌లో టీడీపీ కార్యకర్తల సమావేశంలో దాదాపు రెండు గంటల పాటు పాల్గొంటారు. అనంతరం అమరావతికి బయల్దేరి వెళతారు.




## ఆ వైద్యులకు నియమ నిబంధనలు వర్తించవా?

- ప్రతి అవకాశాన్ని అనుకూలంగా మార్చుకుంటున్న వైద్యులు
- డిప్యూటేషన్ కాలాన్ని బదిలీగా చూపుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు తిష్ట
- నగర ప్రభుత్వ ఆసుపత్రి కేజీహెచ్, విమ్స్ లో ఇది వైనం
- అడ్డగోలు ప్రమోషన్లు, బదిలీలపై తీవ్ర ఆరోపణలు
- నర్సింగ్ లోను అదే లొల్లి..!
- పట్టించుకోని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి, ఉన్నతాధికారులు

**(మేజర్ న్యూస్, విశాఖపట్నం)**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో తప్పుల తడక కొనసాగుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే కొందరు వైద్యులు కొన్ని అవకాశాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న ఉన్నత అధికారులు అలాగే స్థానిక రాజకీయ నేతల అండదండలతో చక్రం తిప్పుతున్నారు. ఎటువంటి సమస్య వచ్చిన తమకు డోకా లేకుండా చూసుకుంటున్నారు. తాము చెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కొందరు ప్రభుత్వ వైద్యులపై ఎటువంటి ఆరోపణలు వచ్చిన ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారు. పరోక్షంగా సదరు వైద్యులకు తమ సహకారాన్ని అందజేస్తున్నారు. తమకు గల పలుకుబడితో కొందరు వైద్యులు రెచ్చిపోయి మరి ప్రవర్తిస్తున్నారు. తమకు ఎటువంటి ప్రభుత్వ నియమ నిబంధనలు వర్తించవు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో డిప్యూటేషన్ అలాగే (తరువాయి 2వ పేజీలో)

### వాల్తేరు అధికారులతో

## జీఎం సందీప్ సమీక్ష




- త్వరలోనే డివిజన్లన్నింటినీ పరిశీలించే ఛాన్స్
- జోన్ భవిష్యత్తుపై కార్యాచరణ ప్రణాళిక

**విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్:** దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ మాథుర్ శనివారం విశాఖపట్నంను సందర్శించారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా , ఇతర డివిజనల్ అధికారులతో ఆయన సంభాషించారు. వాల్తేరులో కొనసాగుతున్న అభివృద్ధి కార్యకలాపాలు , జోనల్ కార్యకలాపాల కోసం భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక గురించి వివరణాత్మక చర్చలు జరిపారు. ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీర్స్ 1988 బ్యాచ్ అధికారి అయిన సందీప్ మాథుర్ గతంలో దక్షిణ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి ముందు రైల్వే బోర్డులో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సిగ్నల్ మోడరన్కైజేషన్)గా పనిచేశారు. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/నిర్మాణం అంకుష్ గుప్తా , నిర్మాణ విభాగం నుండి ఇతర సీనియర్ అధికారులతో కూడా జీఎం సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి గురించి అభిప్రాయాన్ని సేకరించడం మరియు దక్షిణ కోస్ట్ రైల్వే యొక్క వివిధ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. అభివృద్ధి కార్యకలాపాలు మరియు జోన్ ఏర్పాటుకు సంబంధించిన విషయాలపై ప్రత్యక్ష అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. త్వరలోనే జీఎం సందీప్ మాథుర్ కొత్తగా ఏర్పడిన జోన్‌లోని ఇతర డివిజన్లను సందర్శించనున్నారు.

# ఆ వైద్యులకు నియమ నిబంధనలు వర్తించవు ?

బదిలీలు అంశంపై పెద్ద చర్చ కొనసాగుతుంది. కొందరు ఈ అంశంపై సానుకూలంగా స్పందిస్తుంటే మరికొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో సీరియస్గా స్పందించకపోవడం వల్ల కొందరు వైద్యులు అన్ని అవకాశాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అయితే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు అన్ని ప్రభుత్వశాఖలలో బదిలీలు ప్రారంభమయ్యాయి. 5 సంవత్సరములు ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులను గుర్తించి వేరొక నగరమునకు ప్రభుత్వం బదిలీ చేయడం జరుగుతుంది.

## డిప్యూటేషన్ కాలాన్ని బదిలీగా చూపుతున్న వైద్యులు..!!

అయితే ప్రభుత్వ ఆస్పత్రుల్లోని కొందరు వైద్యులు తమ అతి తెలివితేటలతో డిప్యూటేషన్ కాలాన్ని బదిలీగా చూపుతూ వైద్య శాఖ ఉన్నత అధికారులను తప్పు దోవ పట్టిస్తున్నారు. వీరికి మద్దతుగా కొందరు కింద స్థాయి నుండి పై స్థాయి వరకు అధికారులు వీరికి వత్తాసు పలుకుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఇటువంటి అక్రమాలను పట్టించుకోవడం లేదు. వాటిని రికమండేషన్లు చేస్తూ మరింత ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగికి డిప్యూటేషన్ అంటే బదిలీ కాదు. మాతృ సంస్థ నుండి ప్రతి నెల వేతనము పొందుతూ డిప్యూటేషన్ మీద వేరొక నగరంలో ఉద్యోగం చేయు ఉద్యోగికి బదిలీ ( ట్రాన్స్ఫర్ ) ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనరని అందరికీ తెలిసిన విషయమే. ఉదాహరణకు విశాఖ కేజీహెచ్ లో వేతనము పొందుతూ విజయవాడ డిప్యూటేషన్ పై వెళ్లిన వైద్యునికి సర్వీస్ బ్రేక్ అవ్వదు. విశాఖ కేజీహెచ్ లో వేతనము పొందుట వలన కెజిహెచ్ ఉద్యోగిగా సర్వీస్ పరిగణిస్తారని, దీనిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీ అనరు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో బదిలీలు ప్రారంభమైనాయి. 5 సంవత్సరములు ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులను గుర్తించి వేరొక నగరమునకు ప్రభుత్వం బదిలీ చేస్తున్నది. కొందరు వైద్యులు తమ అతి తెలివితేటలతో డిప్యూటేషన్ కాలాన్ని బదిలీగా చూపుతూ పై అధికారులను తప్పు దోవ పట్టిస్తున్నారని వీరికి మద్దతుగా కొందరు కింద స్థాయి నుండి పై స్థాయి వరకు అధికారులు వీరికి వత్తాసు పలుకుతున్నారని దీనివల్ల సీనియర్ వైద్యులు సర్వీస్ లో నష్టపోతున్నారని వాపోతున్నారు.

## నష్టపోతున్న సీనియర్‌లు..!

వైద్యశాఖ బదిలీలో సీనియార్టీ లిస్టులలో అవకతవకలు జరుగుతున్నాయని సీనియర్ వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాల్లో చక్రం తిప్పిన వైద్యులు, ప్రస్తుత ప్రభుత్వంలోని ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించి సీనియారిటీ లిస్టులలో తమ పేర్లు లేకుండా పైరవీలు చేసి జాగ్రత్త పడుతున్నారన్నారు. ఉదాహరణకు విశాఖలోని ఆంధ్ర వైద్య కళాశాల నుండి కేజీహెచ్ లో జనరల్ మెడిసిన్ విభాగములో వైద్యునిగా గత 14 సంవత్సరాల 33 రోజులుగా 2011 ఏప్రిల్ 4 నుంచి ఇప్పటివరకు విశాఖలో సేవలందిస్తున్నారు. కోవిడ్ సమయంలో విజయవాడలో ఆరోగ్య సేవలు అందించుటకు సుమారు 6 నుంచి 8 నెలల కాలము డిప్యూటేషన్ పై వెళ్లిన ఆ వైద్యుడు ప్రస్తుతము అధికారులకు అప్పటి డిప్యుటేషన్ కాలము బదిలీ( ట్రాన్స్ఫర్ ) అని వైద్య ఉన్నత అధికారులను ప్రభుత్వాన్ని తప్పు దోవ పట్టిస్తూ విశాఖలోనే వేరొక ప్రభుత్వ ఆసుపత్రులలో డిప్యూటేషన్ పై సేవలందిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం ఆంధ్ర వైద్య కళాశాల నుంచి వేతనం పొందుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

## అవకతవకలపై దృష్టి పెట్టాలి..!!

రాష్ట్ర ఆరోగ్య శాఖ శాఖలో జరుగుతున్న అవినీతిపై అక్రమాలపై దృష్టి సారించి వైద్యులకు ఐదు సంవత్సరములు, ఇతర సిబ్బందికి మూడు సంవత్సరములు నిండిన వారికి బదిలీకి (ట్రాన్స్ఫర్) గరిష్ట కాల పరిమితిగా నిర్ణయించి మార్గదర్శకాలు జారీ చేశారని,ప్రస్తుత ప్రభుత్వ విధి విధానాల ప్రకారము ఏ ప్రభుత్వ ఉద్యోగి అయిన ఎక్కడైతే నెలవారి జీతభత్యాలు తీసుకుంటున్నారో అక్కడే ఆ ఉద్యోగి పనిచేస్తున్నట్లు పరిగణించాలని స్పష్టముగా పేర్కొన్నారు.ఈ వైద్యుడు నులక మంచానికి పట్టిన నల్లి వలె,డాబు దర్పాలు ప్రదర్శించి అధికారులను తప్పుదోవ పట్టిస్తూ విశాఖ ప్రభుత్వ వైద్యుల సినియార్టీ లిస్టులో తన పేరు లేకుండా జాగ్రత్త పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వీరి హేయమైన చర్యల వలన అర్హులైన సీనియర్ వైద్యులు నష్టపోతున్నారని వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వేరొక నగరంలో వైద్య సేవలందిస్తున్న సీనియర్ వైద్యులకు ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. మరొక ఉదాహరణ చెబుతూ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తూ కరోనా సమయంలో మచిలీపట్నం డిప్యూటేషన్ పై వెళ్లిన ఈ వైద్యులు కూడా ఆ కాలాన్ని బదిలీ అని చూపుతూ మరల గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే తనని కొనసాగించాలని ప్రయత్నాలు తీవ్రంగా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

## చర్యలు తీసుకోవాలి..

ఆరోగ్యశాఖ మంత్రి బదలీలు, పదోన్నతులపై పారదర్శకముగా వ్యవహరించి సీనియర్ వైద్యులకు ప్రభుత్వ సిఫార్సుల కమిటీ (డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ) నిర్ణయించిన సీనియార్టీ లిస్టు ప్రకారము విశాఖలోని కేజీహెచ్, విమ్స్ ఆసుపత్రులకు అర్హులైన వారిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. అవకతవకలకు పాల్పడే వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

డిప్యూటేషన్ అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకునే ప్రవర్తిస్తున్న వైద్య సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# అక్టోబర్‌లో విశాఖ రైల్వేస్టేషన్ పునర్నిర్మాణం

కనిపిస్తున్నాయి. విశాఖ స్టేషన్‌లో ప్రస్తుతం ఎనిమిది ప్లాట్‌ఫారాలు ఉండగా వాటిని ఇంకో రెండు పెంచి పది చేయాలని అనుకున్నారు. వాటి కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించి పనులు కూడా చేపట్టారు. అయితే కొత్త డీపీఆర్‌లో ఇంకో నాలుగు ప్లాట్‌ఫారాలు పెంచి మొత్తం 14 చేయాలని నిర్ణయించారు. మరికొన్ని అదనపు పనులు కూడా చేర్చారు. ఈ డీపీఆర్‌ను ఇటీవల ఢల్లీకి పంపించారు. దానికి ఆమోదం కూడా లభించే అవకాశం ఉంది. పూర్తి స్థాయిలో డీపీఆర్‌కు ఆమోదం లభించగానే అక్టోబరులో పనులు ప్రారంభించి, అక్కడి నుంచి 18 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మొత్తం వ్యవహారాలన్నీ విశాఖ ఎంపీ శ్రీ భరత్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ రైల్వే స్టాండిరగ్ కమిటీ ఛైర్మన్ సీఎం రమేష్‌లు స్వయంగా ఈ ప్రాజెక్టుపై దృష్టి సారించారు. అందుకే అనుమతులు వేగం పుంజుకున్నాయని అధికార వర్గాలు అంటున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2027లో అత్యాధునిక విశాఖ రైల్వే స్టేషన్ ఆవిష్కృతమవుతుంది.

# రూ. 3.5 కోట్లతో అభివృద్ధి పనులకు నగర మేయర్ పీలా



**విశాఖపట్నం, జూన్ 14, మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అదే లక్ష్యంతో విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ పరిధిలోని దక్షిణ నియోజకవర్గంలో సుమారు రూ. 3.58 కోట్ల జీవీఎంసీ నిధులను వెచ్చించి పలు అభివృద్ధి పనులకు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు సి హెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపనలను, ప్రారంభోత్సవాలను చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నగరంలో గల అన్ని వార్డులలో ప్రజలకు అవసరమగు మౌలిక సదుపాయాలు , అభివృద్ధి పనులను ప్రజలకు కల్పించేందుకు జీవీఎంసీ ప్రణాళికలను సిద్ధం చేసిందన్నారు. నేడు దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 31 ,33 ,34 ,36 ,37, 38 వార్డులలోని గొల్లల పాలెం, చాకలి గెడ్డ , బొమ్మన బ్యాక్ సైడ్, గంగుల గెడ్డ , భూపేష్ నగర్, నాయుడమ్మ ఫంక్షన్ హాల్ రోడ్డు,అల్లిపురం ఎస్సీ కాలనీ రోడ్ , బౌడరా రోడ్డు కొబ్బరి తోట,మంతా వారి వీధి మార్కెట్ మెయిన్ రోడ్ , రంగిరీజు వీధి , సున్నపు వీధి పంజా జంక్షన్, కనకమహాలక్ష్మి టెంపుల్ గోసాల ఆసుపత్రి, కొత్త అగ్రహారం, కొత్త జాలారి పేట, గొల్ల వీధి తదితర ప్రాంతాలలో రూ. 357.08 లక్షల హెచ్చించి రోడ్లు, సిమెంట్ రోడ్లు,కాలువలు, సామాజిక భవనాల నిర్మాణాలు, మరమ్మతులు, బోర్లు, పార్కుల పునరుద్ధరణ, కాంపౌండ్ వాల్స్ ,ఆర్చ్ లు తదితర అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. శంకుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారంభించి సంబంధిత గుత్తేదారులు నిర్ణీత సమయంలో నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులను మేయర్ ఆదేశించారు. అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను గుర్తించి అభివృద్ధి చేస్తున్నామని, దక్షిణ నియోజకవర్గంలో అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు గాను ఈరోజు పలు అభివృద్ధి పనులను మంజూరు చేసి ప్రారంభోత్సవాలను శంకుస్థాపనను చేసిన నగర మేయర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విశాఖ అభివృద్ధికి కంకణం కట్టుకుందని, విశాఖ జిల్లాను దేశంలోనే గుర్తింపు పొందే విధంగా తీర్చిదిద్దేందుకు, ప్రతి ఒక్కరికి సంక్షేమంతో పాటు మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం , మహావి విశాఖ నగరపాలక సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంతలక్ష్మి ,ఆయా వార్డు కార్పొరేటర్లు, బిపిన్ జైన్ కుమార్ జైన్, ఎం.మేరీ జోన్స్, చెన్న జానకి రామ్, గోడే విజయలక్ష్మి, జీవీఎంసీ 4 వ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు కార్యనిర్వహక ఇంజనీరు యు. ఎన్ . నరసింగరావు,ఉప కార్య నిర్వాహక ఇంజనీరు వెంకటేశ్వరరావు, ఏ ఎం ఓ హెచ్ పలువురు కార్యకర్తలు ,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# యోగాంధ్రలో కేంద్ర సంస్థలు, పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావాలి: కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, జూన్ 14, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సంద ర్భంగా జూన్ 21వ తేదీన నగరంలో భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోడి పాల్గొనే యోగా కార్యక్ర మంలో కేంద్ర ప్రభుత్వ సం స్థలు, పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయా సంస్థల నుంచి పెద్ద ఎత్తున ఉద్యోగులు, విద్యా సంస్థల్లోని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నగరంలోని కేంద్ర ప్రభుత్వ, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో యోగాంధ్ర కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తమ సంస్థల తరపున యోగా దినోత్సవంలో ఎందరు, ఏయే ప్రదేశాల్లో పాల్గొంటారనే సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి అందజేయాలని కోరారు. అన్ని కేంద్ర సంస్థలు, పరిశ్రమలు తమ పరిధిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలన్నారు. తమ సంస్థల ఆవరణల్లో అందుబాటులో ఉన్న ప్రదేశాల్లో యోగ దినోత్సవం నిర్వహిస్తున్నామని పోర్టు ట్రస్టు, స్టీల్ ప్లాంటు, హెచ్.పి.సి.ఎల్., కోరమాండల్, దివీస్, ఐ.ఐ.ఎం., రైల్వే ప్రతినిధులు తెలిపారు. యోగా దినోత్సవంలో పాల్గొనే వారందరికీ టీ షర్టులు, మేట్‌లు జిల్లా యంత్రాంగం తరపున అందజేస్తామని కలెక్టర్ చెప్పారు. యోగ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి మరుగుదొడ్లు అందుబాటులో వుండేందుకు వీలుగా బీచ్ రోడ్డులో వున్న రెస్టారెంట్‌లు, హొటళ్ల యాజమాన్యాలతో మాట్లాడి ఆరోజుకు ప్రజలు వినియోగించేందుకు అనుమతించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వాణిజ్య పన్నులు, ఆహార భద్రత శాఖల అధికారులను ఆదేశించారు. యోగ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారికి అవసరమైన సమచారం అందజేసేందుకు సాగరిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, దీనిపై సమాచారం కోసం ఈ హెల్ప్ డెస్క్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. 0891-2942015, 2942040, 2942044, 2942055 ల్యాండ్ లైన్ నెంబర్లకు ఫోన్ చేస్తే సమాచారం అందజేస్తారని పేర్కొన్నారు.

# నీట్‌లో శ్రీ విశ్వకు ర్యాంకులు



**విశాఖపట్నం, జూన్ 14, మేజర్ న్యూస్:** నీట్ ఫలితాల్లో ఉత్తరాంధ్రలోనే అత్యధిక ర్యాంకులను తమ విద్యార్థులు సొంతం చేసుకున్నారని శ్రీ విశ్వ విద్యా సంస్థల ఛైర్మన్ కె. ధర్మరాజు ఒక ప్రకటనలో తెలిపారు. వెయ్యిలోపు రెండు, 5 వేల లోపు 8, 10వేల లోపు 16 మందికి ర్యాంకులు వచ్చాయని, తమ సంస్థ నుంచి 131 మంది ర్యాంకులు పొందారని వారందరికీ సీట్లు ఖాయమని పేర్కొన్నారు. జి. గురుచరణ్ 207, జామి గిరిజ 425, డి. అజయ్ 1865, ఎం. లక్ష్మీరాజు 2228, ఎస్. హర్షవర్ధన్ 2856, డి. వివేక్ 3260, కావ్య ప్రవల్లిక 5180 ర్యాంకులను కైవసం చేసుకున్నారని వెల్లడిరచారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన అభ్యర్థులను ఛైర్మన్ ధర్మరాజు, డైరెక్టర్ పి. సూర్యనారాయణ అభినందించారు.




## కరెంట్ బిల్లును చూసి షాక్ కు గురవుతున్న వినియోగదారులు

### కుంటి సాకులతో ఎస్సీ, ఎస్టీ సబ్సిడీలను ఎత్తివేస్తున్న కూటమి ప్రభుత్వం- గత ప్రభుత్వంలో వాడిన విద్యుత్తుకు యూనిట్ కు 50 పైసలు అదనంగా వసూళ్లు




**నర్సీపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం ఎస్సీ ఎస్టీల కు లబ్ధి చేరే స్కీములను ఎత్తివేయడంతో వైసీపీ ప్రభుత్వాన్ని దించడానికి ఎస్సీ, ఎస్టీలు కంకణం కట్టుకొని దళితులు అందరూ ఐకమత్యంగా కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దళితులకు మేలు చేస్తుందని ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కూటమి నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చి దళితులను ఆదుకుంటారని వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నప్పటికీ గత ప్రభుత్వం మాదిరిగానే గత వైసిపి ప్రభుత్వం ఏ నిబంధనలతో ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేసిందో అదే పద్ధతిని అనుసరిస్తూ ఎస్సీ ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేస్తుంది. 200 యూనిట్లు లోపు విద్యుత్తు వరకు ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ కొన్ని నెలలు ఉచిత విద్యుత్ అందజేసి దప దఫలుగా ఉచిత విద్యుత్తును ఎత్తివేస్తున్నారు. ఉచిత విద్యుత్తును ఎలాగైనా తొలగించాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుని గత వైసిపి ప్రభుత్వం అనుసరించిన ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్. 300 యూనిట్లు కరెంటు. ల్యాండ్స్. కారు వంటివి ఉన్న వారిని స్కీం నుంచి సబ్సిడీ తొలగిస్తున్నారు. గత ప్రభుత్వంలో తొలగించిన లబ్ధిదారులు అర్హులుగా నిర్ధారించుకొని రేషన్ కార్డ్స్. విద్యుత్ సబ్సిడీ కొన్ని ఇతర ఎస్సీ ఎస్టీ స్కీములను మరల పొందుతుండగా కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ ల పై కుంటి సాకులు చూపుతూ పాత ప్రభుత్వ అమలుపరిచిన పాత రికార్డ్స్ ను అనుసరించి ఎటువంటి అనర్హతలు లేకపోయినప్పటికీ ఎస్సీ ఎస్టీలకు సంబంధించి విద్యుత్ సబ్సిడీని ఎత్తివేస్తుంది. రానున్న రోజుల్లో ఇంకా ఎంత అన్యాయం జరుగుతుందో అని దళితులు ఆందోళన చెందుతున్నారు. ఎస్సీ ఎస్టీలకు కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరులో భారీ కోత విధించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయలేదు . గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ రైతుల భూముల్లో వేసిన బోర్లకు విద్యుత్తు మోటార్లు సమకూర్చాలని కోరుతున్న పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి విద్యుత్ సబ్సిడీ అందజేయాలని దళితులకు అన్యాయం చేయవద్దని కోరుతున్నారు. రెండు నెలల వరకు విద్యుత్ సబ్సిడీ అందుకున్న వినియోగదారులు గత నెల నుండి విద్యుత్ సబ్సిడీ ఎత్తివేయడంతో సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు. .150 లోపు యూనిట్లకే వెయ్యి రూపాయలు పైబడి బిల్లులు రావడంతో విద్యుత్ వినియోగదారులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం లో వాడిన విద్యుత్తుకు యూనిట్ కు50 పైసలు చొప్పున అదనపు వసూళ్లు వసూలు చేయడంతో విద్యుత్ వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందని అందరూ ఆశించినప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రజలకు తీవ్ర వెన్నుపోటు పొడిచిందని ఆవేదన చెందుతున్నారు. సబ్సిడీ పోయిన వినియోగదారులు విద్యుత్ కార్యాలయానికి వెళ్లి అధికారులను అడగగా మాకు తెలీదని అమరావతిలో గల సచివాలయం ద్వారా సిక్స్ స్టెప్ వెరిఫికేషన్ చేసి తొలగిస్తున్నారని ఏమైనా ఉంటే అమరావతి వెళ్లి మాట్లాడుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడి ఓట్లేసిన బడుగు. బలహీన వర్గాలు మోసపోయామని కరెంటు బిల్లులు చెల్లించలేక ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం నాయకులు తక్షణమే స్పందించి గత ప్రభుత్వం చేసిన తప్పులను చేయకుండా కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటున్న ఎస్సీ ఎస్టీ మైనారిటీల లబ్ధిదారులకు రావలసిన సబ్సిడీలను అందించి పేదలను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పల్లా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆడారి మంజు



**మునగపాక, జూన్ 14, మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు తండ్రి మాజీ ఎమ్మెల్యే పల్ల సింహాచలం ఈనెల ఏడో తేదీ శనివారం అకాల మరణం చెంది స్వర్గస్తులయ్యారు, విశాఖ సీతం పేటలో పల్లా శ్రీనివాసరావు ఇంటికి అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లాలం భవాని భాస్కర్, స్వర్గీయ పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు,,ఈ సందర్భంగా ఆడారి మంజు మాట్లాడుతూ విశాఖ టు ఎమ్మెల్యేగా పళ్ళ సింహాచలం నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రజలలో చిరస్థాయిగా నిలిచాయన్నారు, ఈ కార్యక్రమంలో లాలం భరత్, మండల అధ్యక్షులు శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా పరిశ్రమలలో భద్రత చర్యలపై
## రంగంలో దిగిన రాష్ట్ర ప్రభుత్వం



**పరవాడ, జూన్ 14, మేజర్‌న్యూస్:** ఫార్మా పరిశ్రమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయుటకు తీసుకోవలసిన చర్యలు అలాగే ఫార్మా పరిసర ప్రాంతాలలో కాలుష్య నివారణకు తీసుకోవలసిన చర్యలపై రాష్ట్రంలో ముఖ్య అధికారులు ఫార్మా పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులతో సమావేశమయ్యారు. శనివారం మండలంలో గల గొర్లివానిపాలెం లారస్ ల్యాబ్స్ రీజినల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కృష్ణయ్య, ఫైర్ డిపార్ట్మెంట్ అనకాపల్లి, బాయిలర్ డిపార్ట్మెంట్, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్ అనకాపల్లి, మరియు ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల్లో భద్రతా చర్యలు ఏ విధంగా పాటించాలి అన్న విషయం మీద చర్చలు జరిపి వాటి మీద అభిప్రాయాలను పరిశ్రమల ప్రతినిధుల నుండి తెలుసుకున్నారు.మరియు ఈ కార్యక్రమానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య కి ఇతర అధికారులకు ఎం ఏ ఎస్ ఆర్ ఎం కార్యాలయం నిర్వహిస్తున్న పరిశ్రమంలో భద్రతా చర్యలు కాలుష్య నివారణకు తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాల వివరాలను ఎం ఏ ఎస్ ఆర్ ఎమ్ ప్రతినిధి జెట్టి సుబ్బారావు వివరించారు. ఈ సమావేశంలో పలు ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు జిల్లాలో పరిశ్రమల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మునగపాకలో యోగాంధ్ర



**మునగపాక, జూన్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో మునగపాక గణపర్తి గ్రామాలలో యోగాంధ్ర కార్యక్రమం శని వారం నిర్వహించారు, గణపర్తి గ్రామంలో సచివాలయ రెవెన్యూ సిబ్బంది ప్రజా ప్రతినిధులు ప్రజలతో మండల తహసిల్దారు ఎస్ ఆదిమహేశ్వర రావు యోగాసనాలు చేయించారు, ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా ఒక గంట యోగ నిర్వహించాలని అన్నారు, రాహుల్ గాంధీ కళ్యాణ మండపంలో పీహెచ్సీ,సచివాలయం సిబ్బంది, తో మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, సి హెచ్ ఓ దేవకాంత ఆధ్వర్యంలో శనివారం యోగాసనాలు చేయించారు, ఈ కార్యక్రమంలో దాడి శివ, కోరుకొండ కాశి, ఏఎన్ఎంలు దేవకి, రేవతి, ఆ సవర్కర్లు పాల్గొన్నారు.

## కేడీపేట పోలీసుల నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

### గ్రామస్తులతో గంజాయి నిర్మూలన ర్యాలీ




**నర్సీపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం రూరల్ సి ఐ ఎల్ రేవతమ్మ , కేడీపేట ఎస్సై తారకేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని సిహెచ్ నాగపురం, పల్లావూరు, గ్రామస్తులు, భారీగా మహిళలతో పాత కృష్ణ దేవి పేట వరకు గంజాయి నిర్మూలన అవగాహన ర్యాలీ (వాక్ తాన్ ) నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ రేవతమ్మ మాట్లాడుతూ, గంజాయి సేవనం, గంజాయి అక్రమ రవాణా వలన కేసులు ఎదుర్కొని జైలుకెళ్లడం వలన ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయన్నారు. అధిక ప్రభావం కలిగిన కేసులలో పిడి యాక్ట్ పెట్టి ఆస్తులు కూడా జప్తు చేయడం జరుగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కుటుంబ యజమాని మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా గృహిణులు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. అంతేకాక సైబర్ మోసాలపై జాగ్రత్తలు, మహిళలపై జరిగే నేరాలు, నివారించే మార్గాలు, బాలలపై అఘాయిత్యాలు ( ఫోక్సో చట్టం ) తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణదేవిపేట, గొలుగొండ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం, మానసికోల్లాసం

### - తహసిల్దార్ పీ. లక్ష్మీదేవి

### - వాడ వాడలా యోగాంధ్ర కార్యక్రమాలు



**దేవరాపల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్:** యోగాతో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం సాధ్యమని దేవరాపల్లి తహసిల్దార్ పీ. లక్ష్మీదేవి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపుమేరకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన దేవరాపల్లి తహసీల్దార్ కార్యాలయంతో పాటు మండలంలోని అన్ని సచివాలయ కేంద్రాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. యోగ ఆరోగ్యానికి మెరుగుపరచడానికి ముఖ్య పాత్ర పోషిస్తుందని ఎస్ఐ టి. మల్లేశ్వరరావు అన్నారు. ప్రతి ఒక్కరు రోజుకు ఒక గంట యోగా సాధనలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. చింతలపూడి సచివాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ కె. అప్పారావు, మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి లక్ష్మీనారాయణ, బోయిల కింతాడలో సర్పంచ్ బూరె బాబురావు, టీడీపీ నాయకులు కొమర బాబురావు, ముసిడిపల్లిలో మాజీ సర్పంచ్ సోమిరెడ్డి గోవింద, గరిసింగిలో మాజీ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, తారువలో గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు అల్లు సరోజ, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యోగ శరీర మనస్సు, ఆత్మకు సమతుల్యతను కలిగించే సాధనమని తెలిపారు. మండల పరిషత్ సిబ్బంది, వీఆర్వోలు యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ లు సంధ్యారాణి, షేక్ మేరాబి , సర్వేయర్ గోవిందరాజులు, ఆర్ఐ సతీష్, కడిమి నాగేశ్వరరావు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో జనసేన పార్టీని బలోపేతం చేయాలి



**నెల్లిమర్ల, జూన్ 14, మేజర్ న్యూస్:** గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలని జనసేన క్లస్టర్ ఇన్చార్జి, మండల కోఆర్డినేటర్ కరిమజ్జి గోవిందరావు చెప్పారు. నెల్లిమర్ల మండలం కొత్తపేటలో కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ స్థానికంగా ఎలక్షన్ల కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రామాలలో జనసేన పార్టీకి ఆదరణ పెరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో క్లస్టర్ అబ్జర్వర్ అంబళ్ల అనసూయ, నాయకులు సువ్వాడ రమణ, దుర్గాశి శేఖర్, ఆల్తి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాడంగిలో ఉరుములు మెరుపులు, పిడుగులతో భారీ వర్షం



**బాడంగి, జూన్ 14, మేజర్ న్యూస్:** బాడంగి మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం పెద్ద పెద్ద శబ్దాలతో ఉరుములు మెరుపులు తో కూడిన భారీ వర్షం పడింది వాటితోపాటు పిడుగులు పడ్డాయి ఉదయం నుంచి అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ సాయంత్రం ఒక్కసారిగా మేఘావృతమై భారీ వర్షం రావడంతో ఒకసారి వాతావరణం చల్లబడింది ఈ వర్షంతో వరి ఆకుమడులు చదును చేసుకోవడానికి చదును చేసుకుని ఉండుంటే వరి ఆకుపోసుకోవడానికి చెరుకు నాట్లకు తదితర రైతుల పంటలకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు ఎరుకులపాకలు గ్రామానికి సుమారుగా 100 మీటర్ల దూరంలో పెద్ద శబ్దంతో పిడుగు పడిందని ఆ శబ్దంతో గ్రామంలోని చిన్న పిల్లలందరూ గోల గోల చేశారని గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు తెలిపారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**కొత్తవలస మే 14 మేజర్ న్యూస్:** మండలంలోని ముసిరాం గ్రామంలో కేర్ ఆదేసాలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి ఎస్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఆల్కహాల్ సేవంచడం వలన కలుగు దుష్పరినామాలును గూర్చి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సి.ఐ జిఎస్ నాయుడు మాట్లాడుతూ . నిత్యము మత్తు పానీయాలు సేవించి ఎవరైనా ఆల్కహాల్కు బానిసలై ఇబ్బంది పడుతున్నట్లయితే వారిని వెంటనే రిహాబిట్లేషన్ సెంటర్ తరలించి ట్రీట్మెంట్ అందించుటలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు , గ్రామస్తులు అలాంటివారిని ఎవరినైనా గుర్తిస్తే మా దృష్టికి తీసుకురావాలని వారికి అన్ని విధాల సహకారాలు అందించి వారు మామూలు మనిషిగా తయారు చేయుటకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ జి ఎస్ రాజశేఖర్ నాయుడు మరియు సిబ్బంది హెచ్.సి , ప్రసాద్, వీర్రాజు, రమేష్ లు పాల్గొనడం జరిగింది.




## రక్తదాత దుర్గాప్రసాద్‌కి ఘన సత్కారం



**నెల్లిమర్ల, జూన్ 14, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట సాధన యువ జన సంఘం అధ్యక్షులు, రక్త దాత పోలుబోతు దుర్గాప్రసాద్ ని ఘనంగా సత్కరించారు. విజయనగరం ఎన్ వి ఎన్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 66 సార్లు రక్తదానం చేసిన దుర్గాప్రసాద్ ని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జీ దుశ్శాలువ కప్పి ప్రసంశ పత్రం అందించి ఘనంగా సత్కరించారు. దుర్గా ప్రసాద్ రక్తదానం చేయడంతో పాటు విరివిగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి యువతను రక్తదాతలుగా మార్చడం అభినందనీయమని బాబ్జీ కొనియాడారు. కార్యక్రమంలో వైద్యులు కామేశ్వరరావు పాల్గొన్నారు.

## కుమిలిలో జనావాసాల మధ్యనే దుర్గంధం







**పూసపాటిరేగ, జూన్ 14, మేజర్ న్యూస్:** గ్రామ సచివాలయానికి కూతవేటు దూరంలో పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేస్తున్న, జనావాసాల మధ్య పెంట కుప్పలను కుప్పలు తెప్పలుగా వేసి దుర్గంధం ఆవరిస్తున్న ఆ పంచాయతీ సిబ్బందికి పట్టడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు పచ్చదనం పరిశుభ్రతతో పాటు స్వచ్ఛ జలాలకు ప్రాధాన్య ఇస్తున్న క్షేత్రస్థాయిలో ఉన్న గ్రామాల్లో పట్టి పట్టనట్లు పంచాయతీ పాలకు సిబ్బంది వ్యవహరించడం స్థానికులకు తీవ్రంగా కలచి వేస్తుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కుమిలి సచివాలయం 1 కు కూత వేటు దూరంలో ఉన్న ప్రధాన వీధిలో నువ్వు పోతు పైడిరాజు (బుజ్జి) గృహాని ్న ఆనుకొని గ్రామ కంఠంలో ఉన్న ఖాళీ స్థలంలో పెంట కుప్పల తో పాటు చేపలు పొట్టు వంటి దుర్గంధాలు కుప్పలు కుప్పలుగా పడేయడంతో స్థానికులకు ముక్కు పుట్టలో అదిరిపోతున్నాయి. ఇదే విషయాన్ని సచివాలయంలో ఉన్న సచివాల సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర మొత్తం మీద ప్రతి నెల మూడో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ ఈ సచివాలయ పరిధిలో మాత్రం అవగాహన కార్యక్రమాలు గాని చేపట్టకపోవడం గమనార్హం. ఈ తీవ్ర దుర్గంతాన్ని భరించలేక కొంతమంది పాదచారులతో పాటు వాహనదారులు వేరే మార్గం ద్వారా సచివాలయం తో పాటు బజారుకు ఇతరత్రా పనులకు వెళ్లాల్సి వస్తుందంటూ పలువురు విస్తు పోస్తున్నారు. నీలంశెట్టి కనక, ఆదినారాయణ ప్రాద్భావంతో మీది కుళాయిని కూడా కొన్ని నెలల కిందట డమ్మీ చేశారంటూ పైడురాజు ఆరోపించారు. అదే విధంగా పబ్లిక్ రక్షిత మంచినీటి బోరు ప్లాట్ఫారం కూడా సగం ఆక్రమించి ప్రహరీ గోడను రామారావు అనే వ్యక్తి ఆక్రమించి నిర్మించినప్పటికీ పంచాయతీ సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అంటూ స్థానికులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎప్పటికైనా స్పందించి ప్రభుత్వ ఆస్తులను విధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు జనావాసాల మధ్య ఉన్న పెంట కుప్పలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా పైడిరాజు కోరుతున్నారు. అప్పటికే పంచాయతీ సిబ్బంది స్పందించకుంటే కలెక్టరేట్లో సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## 'తల్లికి వందనం'
# తండ్రికి సంబరం





- తల్లి బతికుండగా తండ్రి ఖాతాలో తల్లికి వందనం జమ
- ఇద్దరు పిల్లలకు గాను ఆడపిల్లకు తల్లి కి వందనం
- ఐదేళ్లగా కుటుంబాన్ని విడిచి దూరంగా ఉంటున్న తండ్రి
- తండ్రి మందు ఖాతాకు విద్యార్థి వందనం నగదు..?
- విద్యా శాఖ నిర్లక్ష్యంపై కుటుంబ సభ్యుల ఆగ్రహం .?

**మక్కువ , జూన్ 14, మేజర్ న్యూస్ :** విద్యాశాఖ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం తొలి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం కార్యక్రమం తల్లి బ్రతికుండగానే పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి తల్లి పేరట అందిస్తున్న " తల్లికి వందనం " నగదు భార్యా పిల్లలు విడిచి జులాయి గా తిరుగుతున్న తండ్రి ఖాతాలోకి జమ కావడంతో ఆ కుటుంబ సభ్యుల ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పలువురు విమర్శిస్తున్నారు. వివరాల్లోకెళ్తే.. ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం శంబర గ్రామంలో నివాసం ఉంటున్న కోమనాపల్లి గంగ తమ ఇద్దరు పిల్లలు కోమనపల్లి తేజేశ్వరరావు మూడవ క్లాస్ , కోమనాపల్లి కుమారి ఐదవ తరగతి శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. వీరి తండ్రి కోమనపల్లి సత్యం

కుటుంబ సభ్యులను విడిచి గడచిన ఐదేళ్లుగా జులాయిగా తిరుగుతూ తమ స్వగ్రామమైన శ్రీకాకుళం జిల్లా హిరమండలంలో ఉంటున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో తల్లి కోమనాపల్లి గంగ తమ పిల్లలతో కన్నవారి గ్రామమైన శంబరలో నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుని పిల్లలను శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలి ఏడాది విద్యార్థుల తల్లి ఖాతాలో జమ చేసిన " తల్లికి వందనం "నగదు జమలో భాగంగా ఇద్దరు పిల్లల్లో శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఆడపిల్ల కోమనపల్లి కుమారికి చెందిన తల్లికి వందనం నగదు తల్లి కోమనాపల్లి గంగ కి చెందిన శంబరలో గల విశాఖ గ్రామీణ బ్యాంకు ఖాతాలో జమ అయింది. అయినప్పటికీ అదే పాఠశాలలో మూడు తరగతి చదువుతున్న తేజేశ్వరరావుకు చెందిన తల్లికి వందనం నగదు తండ్రి కోమనపల్లి సత్యం నకు చెందిన హిరమండలంలో గల ఎస్బీఐ బ్యాంకు ఖాతాలో జమ కావడంతో కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లికి అందాల్సిన తల్లికి వందనం నగదు , భార్య పిల్లలను విడిచిపెట్టి జూలాయి గా తిరుగుతున్న తండ్రి బ్యాంకు ఖాతాలోకి జమ కావడం వెనుక విద్యాశాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని కుటుంబ సభ్యులతో పాటు పలువురు విమర్శిస్తున్నారు. పాఠశాలలో చదువుతున్న తమ పిల్లలకు చెందిన తల్లికి వందనం నగదు తండ్రి ఖాతాలోకి చేరితో మా కుటుంబానికి ఏ విధమైన ప్రయోజనం చేకూరలేదని విద్యార్థి తల్లి వాపోతున్నారు. తమ పిల్లల్ని చదివించుకోవాలన్న తపనతో, తమ చిన్నారులను తమ కన్నవారి గ్రామమైన శంబరలో విడిచి కూలి పనులు చేసుకోవడానికి చెన్నై వంటి సుధీర ప్రాంతాలకు వెళ్లడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం అందించిన తల్లికి వందనం నిధులు , కుటుంబ సభ్యులను విడిచిపెట్టి దూరంగా ఉంటున్న తన భర్త ఖాతాలోకి జమ చేయడం తమను ఎంతో కల్చివేసిందని తల్లి కోమనపల్లి గంగ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన తల్లికి వందనం నగదు... తల్లికి చేరకుండా , తండ్రి మద్యం ఖాతాలోకి చేరడం వెనక బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని విద్యార్థి కోమనపల్లి తేజేశ్వరరావు తల్లి కోమనపల్లి గంగ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై దర్యాప్తు సాగించి తమ కుమారుడు తల్లికి వందనం నగదు తమ ఖాతాలోకి జమ అయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేస్తున్నారు.




# విశాఖలో 'యోగాంధ్ర'కు సన్నద్ధం

## – కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపు



**శ్రీకాకుళం, జూన్ 14 , మేజర్‌న్యూస్:** "యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలి" అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఈ నెల 21న జరగనున్న రాష్ట్ర స్థాయి 'యోగాంధ్ర' కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, విద్యార్థులు, అధికారులు పాల్గొనాలన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని 80 అడుగుల రోడ్డులో మాక్ యోగా కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సమిష్టిగా కృషి చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన యోగా సదస్సులో కామన్ యోగా ప్రోటోకాల్‌కు అనుగుణంగా విన్యాసాలు నిర్వహించారు. అధికారులు తాగునీరు, ప్రథమ చికిత్స, టీ-షర్టులు, యోగా మ్యాట్స్, వేదిక ఏర్పాటు వంటి ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టారు. అన్ని శాఖల అధికారులు, పాఠశాలలు, శిక్షణ నిపుణులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, యోగా ఇన్‌స్ట్రక్టర్లు బృందాలుగా భాగస్వామ్యమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ, నగరంలోని 80 అడుగుల రోడ్డును ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకూ యోగా, మెంటల్ ఫిట్‌నెస్, స్కేటింగ్ వంటి ఆరోగ్యకరమైన కార్యకలాపాలకు కేటాయించాలని నిర్ణయించామన్నారు. ఇప్పటికీ యోగా ప్రారంభించని వారు యూట్యూబ్‌లో కామన్ యోగా ప్రోటోకాల్‌ను చూసి సాధన మొదలుపెట్టవచ్చునని సూచించారు. ప్రతి ఒక్కరూ యోగ సాధనలో భాగస్వాములై తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మాక్ యోగా కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సాయి ప్రత్యూష, జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య, ఐసిడిఎస్ పీడీ బీ.శాంతిశ్రీ, టూరిజం అధికారి నారాయణరావు, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, డిపిఓ భారతీ సౌజన్య, శ్రీకాకుళం ఆర్డిఓ సాయి ప్రత్యూష ,ఐసిడిఎస్ పిడి శాంతిశ్రీ ,డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, జిల్లా అధికారి నారాయణరావు, శ్రీకాకుళం తహసిల్దార్ గణపతి రావు, డి ఆర్ డి ఏ పిడి కిరణ్ కుమార్, డిఎస్డివో శ్రీధర్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి సాయికుమార్, ఆయుష్ అధికారి డా.పి.జగదీష్, డా.ఉత్తమ్ రాజ్ రాణా, జె.శేఖరరావు, యోగా గురువులు తంగి స్వాతి, కొంక్యాణ మురళీ, మురళి, గాయత్రి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన సుధా రాణి, కల్పన, పతంజలి ప్రతినిధి డి.చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు భూములు అప్పగించండి




**కొత్తూరు, జూన్ 14, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం గులుమూరు పంచాయతీ జగన్నాథపురం గిరిజనులనుండి గిరిజనేతరులు ఆక్రమించుకొన్న దీపట్టాభూములు తిరిగి గిరిజనుల కు అప్పగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేదంటే గిరిజనేతరులు ఆక్రమించుకొన్న డి పట్టాబూముల్లో దిగి ఏరువాక నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సమయంలో ఎటువంటి సంఘటనలు జరిగిన రెవిన్యూ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రసాద్ అన్నారు. హిరమండలం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు ఆందోళణ నిర్వహించారు. ఆందోళన అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మక అప్పన్న మాట్లాడుతూ జగన్నాథపురం గిరిజనులు డి పట్టా భూములుసర్వే నంబర్ 284,284/1 40 ఏండ్ల క్రిందట గిరిజనులకు డి పట్టాలు పంపిణీ చేసి 40ఏండ్ల క్రిందట భూహక్కు పత్రాలు పంపిణీ చేశారని, ఆ భూమిని గిరిజనేతరులు ఆక్రమించుకొని సాగుచేస్తున్నారని వారన్నారు.కొండరాగోలు గ్రామానికి చెందిన రైతులు కొంతమంది తప్పుడు పత్రాలు సృష్టించి సాగుచేస్తున్నారని,తహసీల్దార్ జోక్యం కల్పించుకొని గిరిజనులకు అండగా ఉండి ఆక్రమించుకొన్న భూములు తిరిగి వారికి అప్పగించాలని వారు డిమాండ్ చేశారు.గిరిజనులకు న్యాయం జరగకుండా చూస్తే రెవిన్యూ కార్యాలయం ముట్టడిస్టామని గిరిజన సంఘం నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిర్ల ప్రసాద్ గిరిజన సంఘం నేత నిమ్మక అప్పన్న ,ఊలక భవానీ,రుగడ నర్సయ్య , ఆదిలక్ష్మి, భీముడు , చిన్నమ్మి ,గార రామయ్య, సిటు నేతలు పాల్గొన్నారు.

## కూర్మ గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మామిడి

### – దర్యాప్తు వేగవంతం చేయండి పోలీసులకు ఆదేశం
### – పరిస్థిని చూసి దిగ్భ్రాంతి చెందిన ఎమ్మెల్యే



**కొత్తూరు, జూన్ 14, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం కిట్టాలపాడు పంచాయితీ పరిది లో ప్రశాంతమైన వాతావరణం లో ఏర్పాటు చేసుకొన్న హిందూ వైదిక ఇస్కాన్ హరే రామ హరే కృష్ణ ఆశ్రమం రెండు రోజుల క్రితం అగ్నిప్రమాదం లో సర్వస్వము కాలిపోయిన సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శనివారం సందర్శించారు.రెండు వందల సంవత్సరాల జీవన విధానం పరిచయం చేస్తూ ప్రకృతి వ్యవసాయం ద్వారా జీవనం సాగిస్తున్న భగవంతుడ్ని కొలుస్తూ పారాయణం చేస్తున్నారు.సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం త్వరితగతిగా నివేదిక అందజేయాలని ఉన్నతాధి కారులనుఎమ్మెల్యే గోవిందరావు ఆదేశించారు.అనంతరం తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని తెలియజేశారు. ఆయన వెంట మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతి రావు, ఏళ్ల నాగేశ్వర రావు, తహసీల్దార్ హనుమంతరావు,యంపిడిఓ, సర్కిల్ ఇన్స్పెక్టర్, తదితర అధికార్లు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారు?




**నరసన్నపేట, జూన్ 14, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ఏమైంది.నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానన్న ఉప ముఖ్యమంత్రి మాట ఏమైంది?నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకపోతే మంత్రులు, కలెక్టరేట్ ముట్టడి తప్పదు.పత్రికా సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మొజ్జాడ యుగంధర్, ఏఐవైఎఫ్ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో అనేక మంది నిరుద్యోగులు ఉన్నారని , ఆ నిరుద్యోగులకు ప్రతినెలా నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఇంతవరకు ఏ నిరుద్యోగికి కూడా నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం ఏమిటని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజాడ యుగంధర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా శనివారం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట ఇచ్చి మాయ చేశాడని అన్నారు. నిరుద్యోగ యువకుల ఓట్లతో అధికారం చేజెక్కించుకున్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల ఆశల మీద నీళ్లు చల్లారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలము గడుస్తున్న నేపథ్యంలో సంబరాలు చేసుకుంటున్న కూటమి ప్రభుత్వం , ఏమి సాధించారో చెప్పి సంబరాలు చేసుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగుల ఊసే ప్రభుత్వం ఎత్తని పరిస్థితి ఉందని, రాష్ట్రంలో 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయసు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షల మంది ఉన్నట్లు ప్రభుత్వ గణాం కాలు తెలియజేస్తున్నాయని అన్నారు. ఇంతమంది నిరుద్యోగులు ఉన్న రాష్ట్ర ంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించవలసిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో లక్ష లాది పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడు దల చేసి ఉద్యోగాలు కల్పించవలసిన పద్ధతి ప్రభుత్వానికి లేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి, నిరుద్యోగ భృతిని ఇవ్వాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు పిలుపునిస్తామని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, వేణు, రాము, రామోజీ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి "మాక్ యోగ ప్రాక్టీస్"



**నరసన్నపేట, జూన్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఉదయం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి "మాక్ యోగా ప్రాక్టీస్ " నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త బగ్గు అర్చన, తాహసిల్దార్ టి సత్యనారాయణ, ఇన్చార్జ్ ఎంపీడీవో రేణుక, మాకి వలస ఆయుష్ వైద్యులు సీతామహాలక్ష్మి, నరసన్నపేట మండల అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యారు లు,టిడిపి నాయకులు కార్యకర్తలు, పాల్గొని యోగాసనాలు వేశారు. యోగ విశిష్టతను ఈ సందర్భంగా వివరిస్తూ, ప్రతిరోజు యోగాను దినచర్యలో భాగంగా నిర్వహించుకోవాలని, యోగా గురువులు సూచించారు.

### ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా

## చాపర సుధాకర్



**ఆమదాలవలస, జూన్ 14, మేజర్ న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ చాపర సుధాకర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులయ్యారు. విజయవాడ లోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ప్రభుత్వం 8 మంది సభ్యులతో కూడిన కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామకానికి సీఎం చంద్ర బాబు నాయుడు ఆమోదించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి ఆముదాల వలస కు చెందిన సుధాకర్ డాక్టర్ ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో హెల్త్ యూనివ ర్సిటీ కి జిల్లాకు చెందిన సుధాకర్ ను ఎంపిక చేయడం, జిల్లాకు మొదట సారిగా ఈ అవకాశం కల్పించారు. సీఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కు డాక్టర్ సుధాకర్ ధన్యవాదములు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను యూనివర్సిటీ, వైద్యరంగం అభివృద్ధికి కృషి చేస్తానని డాక్టర్ తెలియజేశారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ





**గాజువాక, జూన్ 14, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీలో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాదం వితరణ శనివారం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త కా తా బాలకృష్ణ హాజరయ్యారు.వేపగుంట వాస్తవ్యులుపి. సూర్యరత్నం, సింహాచలం, మరియు భడదకుసల్ వంశీ వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు. తుంపాల తాతారావు జ్ఞాపకార్థం వారి కుమారులు మధు ప్రసన్న దంపతులు ఆలయానికి విద్యుత్ సరఫరా అంతరాయం రాకుండా ఇన్వెర్టర్ బహుకరించారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే స్వామివారిని ఏడు వారాలు దీక్షపుని స్వామి వారిని నిష్టగా పూజలు చేసే దీక్ష విరమించుకొని మనసులో కోరికలు ఏమైతే ఉన్నవా స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయ అర్చకులు తాతాచార్యులు , మణికుమార్ ఆచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంటకోటరాజు,కొవిరిజానకి,సావిత్రమ్మ,రామలక్ష్మి ,సావిత్రి ,హిమజా,స్వతి ,పద్మ, చిన్నమ్మల్లు , కాంతమ్మ ,గౌరీ, సావిత్రి, శ్రవణ్, సత్యవతి, లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ, మంగమ్మ, బావనమ్మ, సంతు, చాముండేశ్వరి మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అక్కయ్యపాలెం, జూన్ 14, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు లబ్ధిదారులకు అందజేశారు. ఈ మేరకు శనివారం నార్త్ ఎక్స్టెన్షన్ లో గల బిజెపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 51,44 వార్డులకు సంబంధించిన పి.ఎన్. ఎస్. వర్మ చిన్న కొండేపూడి 3,50,000/- ,సాయి చరణ్ ప్రకాష్ 2,00,000/-,కోఇలాడా పద్మావతి 30,000/-,సురు మాణిక్య రావు 60,000/-,కె. అలివేలు మంగ దేవి 70,000/-,సామి రెడ్డి రాజేశ్వరి 75,090/- లబ్ధిదారులకు అందజేశారు.సుమారు 7,85,090 లక్షల రూపాయల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరు అనారోగ్యం పాలైన హాస్పిటలకు సంబంధించిన ఒరిజినల్ బిల్స్ పెట్టాలని కోరారు. శ్యామల దీపికా ,జిల్లా అధ్యక్షులు పరసురమ రాజు ,జనసేన ఇంచార్జ్ ఉష కిరణ్ , బీజేపీ నార్త్ కన్వీనర్ సురేష్ బాబు,బిజెపి టిడిపి జనసేన పార్టీ అధ్యక్షులు కోఇలాడా వెంకటేష్, నాగరాజు, మల్ల లక్ష్మీ, రఘు, కీర్తి, శ్రీనివాస్, లోహిత రావు,పరమేశ్వర రావు, శంకర్, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు రక్షణకై రక్తదానం



**గాజువాక, జూన్ 14, మేజర్‌న్యూస్:** మానవుని జీవనానికి రక్తం ఎంత ప్రధానమో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి విశాఖ స్టీల్ రక్షణ అంతే ప్రధానమని ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ డి రాధాకృష్ణన్ అన్నారు. శనివారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కునగరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాక్షేత్రంలో (సి డబ్ల్యూ సి -1) లో రెడ్ క్రాస్, లైన్స్ క్లబ్, లైఫ్ లైన్ రక్తనిధి సంస్థల సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాతలకు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథులు మరియు అతిథులు వారికి అందజేశారు. ఈ శిబిరంలో 60 సార్లు రక్తదానం చేసిన సాగర్, 25వ సారి రక్తదానం చేసిన సాహూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ డి రాధాకృష్ణన్ మాట్లాడుతూ రక్తదానం చేయడం పై ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని వాటిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పనిని స్టీల్ సిఐటియు గడచిన ఏడు సంవత్సరాలుగా చేస్తూ రక్తదాన శిబిరాలను నిర్వహించడం ముదావహమని ఆయన అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని ఆయన వివరించారు. అలాగే స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించడం, స్టీల్ ప్లాంట్ ను రక్షించడం ద్వారా అనేక వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందని ఆయన అన్నారు. ఇటువంటి మంచి పనిలో నన్ను భాగస్వామ్యం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అతిథులు డాక్టర్ వై ఎల్ నరసింహారావు, విశాఖ స్టీల్ జనరల్ హాస్పిటల్ విభాగాధిపతి డాక్టర్ సారంగి మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు అన్నారు. ఈ రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని వారు వివరించారు. రక్తదానం అన్ని దానాల్లో కంటే అత్యంత ముఖ్యమైనదని వారు అన్నారు. రక్తదానం చేయడంపై ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో చైతన్యం కలిగించడం లో స్టీల్ సిఐటియు వారిని ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు. శిబిరానికి విచ్చేసిన రక్తదాతలను వారు అభినందించారు. స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కు గనులు ఎంత ముఖ్యమో మనిషికి కూడా రక్తం అంత ముఖ్యమని ఆయన అన్నారు. గనుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం ఈ శిబిరం నిర్వహణకు ప్రధాన కారణమని ఆయన అన్నారు. అలాగే నేడు కేంద్రం ప్రభుత్వం దీనిని రక్షించి ప్రభుత్వ రంగంగానే భావితరాలకు అందించాలన్న ప్రధాన ఆశయంతోనే ఈ శిబిరాన్ని ఈ సంవత్సరం నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. కనుక ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. శిబిరం నిర్వాహకులు బి అప్పారావు మాట్లాడుతూ గడచిన ఏడు సంవత్సరాలుగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. మొదటి సంవత్సరమే అత్యధిక రక్తం ఒకే చోటు నుంచి సేకరించిన గవర్నర్ అవార్డును సొంతం చేసుకున్నామని ఆయన గుర్తు చేశారు. ప్రపంచ అంతా కోవిడ్ మహమ్మారితో సతమతమవుతున్న సమయంలో కూడా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి రక్తాన్ని అవసరమైన వారికి అందించామని ఆయన వివరించారు. ఈ మహోన్నత కార్యక్రమంలో స్టీల్ కార్మిక వర్గం మరియు కుటుంబ సభ్యులు పాల్గొని మమ్మలను ముందుకు నడిపిస్తున్నారని వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు ఆయన తెలియజేశారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో స్టీల్ ప్లాంట్ ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. ఈరోజు జరిగిన రక్తదాన శిబిరంలో 152 యూనిట్ల రక్తాన్ని సేకరించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు ఎం రామారావు, స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామి, స్టీల్ సిఐటియు నాయకులు యు వెంకటేశ్వర్లు, కె గంగాధర్, టి వి కె రాజు, పుల్లారావు, మరిడయ్య, పి శ్రీనివాసరాజు, డి కృష్ణమూర్తి, వి మురళి, సిహెచ్ అరుణ్, డి ఎస్ వి ఎస్ శ్రీనివాస్, శ్రీరామచంద్రమూర్తి, ఏ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గాప్రసాద్, అప్పలరాజు, లోకేష్, కర్రీ శ్రీనివాస్, మహేష్, డి ఎస్ ఆర్ సి మూర్తి, వి ప్రసాద్, భానుమూర్తి తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు స్టీల్ కుటుంబ సభ్యులు, రక్తనిధుల ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారికి తులసీదళార్చన



**విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్:** శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం అమ్మవారికి తులసీ దళార్చన ప్రత్యేక పూజ నిర్వహించారు. అలాగే ఉదయ మధ్యాహ్న సాయంత్ర సమయాల్లో అమ్మవారికి పంచామృత అభిషేకాలు జరిపారు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పోర్టు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అన్నసమారాధన



**విశాఖపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది స్వామివారి వార్షిక కళ్యాణ అనంతరం అన్న సమారాధనను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా శనివారం నిర్వహించిన ఆరాధన సమారాధన కు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. స్వామివారి కళ్యాణం అనంతరం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని స్వామివారి విందుగా భక్తులు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## యోగాంధ్రతో విశాఖ ప్రతిష్ట విశ్వవ్యాపితం

### భీమిలి ఎమ్మెల్యే గంటా



**మధురవాడ, జూన్ 14, మేజర్‌న్యూస్:** యోగాంధ్రను విజయవంతం చేయడం ద్వారా విశాఖ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 21 న జరగనున్న యోగాంధ్ర నిర్వహణ ఏర్పాట్లపై పీఎం పాలెం వి - కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో విశాఖ పేరు నమోదు కానున్న నేపథ్యంలో యోగాంధ్ర నిర్వహణను సవాల్ గా తీసుకోవాలన్నారు. హుద్ హుద్ తుపాను తీవ్రత నుంచి విశాఖ ప్రజలు వేగంగా కోలుకున్న తీరు ప్రధాని మోదీని ఆశ్చర్యపరిచిందని.. ఇక్కడి ప్రజల అంకితభావం, క్రమశిక్షణ పట్ల ఆకర్షితులై యోగాంధ్రకు విశాఖను ఎంపిక చేశారని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకమైన యోగాంధ్రను సమష్టి కృషితో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమం గురించి తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారంటే యోగాంధ్ర ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవచ్చని తెలిపారు. మండల, సచివాలయాల స్థాయిలో సన్నాహక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. 15 కిలో మీటర్ల భీమిలి బీచ్ వెంబడి యోగా జరుగుతుందన్నారు. విశాఖ సహా శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల నుంచి వచ్చే వాహనాలకు బోయపాలెం, మారికవలస, ఎండాడ దగ్గర పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని అధికారులు చెప్పారు. జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, ఆర్డీఓ కె సంగీత్ మాధుర్, యూసీడీ పీడీ సత్యవాణి, కె. జ్ఞానవేణి, హౌసింగ్ పీడీ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ ఉప సంచాలకులుగా రమేష్



**విశాఖపట్నం, జూన్ 14, మేజర్ న్యూస్:** సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్టణం ఉప సంచాలకులుగా డి. రమేష్ బాధ్యతలు(ఎఫ్.ఎ.సి.) స్వీకరించారు. ఈయన ఇప్పటి వరకు విజయనగరంలో ఏడీగా సేవలందించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో విశాఖపట్నంలోని ఎస్.ఐ.సి. (రాష్ట్ర సమాచార కేంద్రం) ఏడీగా విచ్చేసిన ఆయన విశాఖపట్టణం, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఉప సంచాలకులుగా శుక్రవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. సంబంధిత పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ లను వారి ఛాంబర్లలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అలాగే సమాచార పౌర సంబంధాల శాఖ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రమేష్ నియామకం పట్ల సమాచార శాఖ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో బాధ్యతలు నిర్వర్తించిన ఎస్.వి. రమణ అనకాపల్లి బదిలీపై వెళ్లారు.

### నక్సలైట్లతో శాంతియుతంగా

## చర్చలు జరపాలి



**రామభద్రపురం జూన్ 14 వ (మేజర్ న్యూస్):** ప్రభుత్వం మావోయిస్టులను అంతమొందించాలని ఉద్దేశంతో ఆపరేషన్ కఘార్ పేరు తో పెద్ద నాటకం ఆడుతుందని ఈ విషయాన్ని దేశం మొత్తం ప్రజలు గమనిస్తున్నారని జిల్లా సిపిఐ కార్యదర్శి వొ మ్మి రమణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ వద్ద ఆయన మాట్లాడారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తుల జేబుల్లో కేంద్ర ప్రభుత్వం పెట్టిందని, వారి అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీకి కావాలని పేద ప్రజలు అభివృద్ధి చెందడం ఆయనకు ఇష్టం లేదని అన్నారు. అమాయకులైన గిరిజనులను మావోయిజం పేరుతో అంతమొందించడం వందేళ్ల చరిత్రలో ఇదే ప్రథమమని అన్నారు. పౌర హక్కుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో మావోయిస్టులతో శాంతియుతంగా చర్చలు జరిపి జనజీవన స్రవంతిలోకి వారిని తీసుకోవాలని కోరారు. మావోయిస్టులే లేకపోతే దేశం లేదని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు మావోయిస్టు ల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ నిబంధనపాటించకపవడం మోడీ నియంతృత్వ పరిపాలనకు నిదర్శనమని అన్నారు.ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు వారి జేబులే నింపుకుంటున్నారు తప్ప పేదల సంక్షేమం కొరకు ఏ ఒక్కరు ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా పచ్చ పార్టీ నాయకులు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పేరుతో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలను మరోసారి మోసం చేశారని అన్నారు. తల్లికి వందనం పథకం కొంతమంది విద్యార్థులకు మాత్రమే తల్లులు ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వము మంచి ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ సచివాలయ ఉద్యోగస్తులు లబ్ధిదారులను గుర్తించడంలో ఘోరంగా విఫలం చెందుతున్నారని ఈ కార్యక్రమంలో సీ పి ఐ మండల కార్యదర్శి అలమండ ఆనందరావు పాలుగోన్నారు

## పశువులకు జబ్బవాపు రాకుండా టీకాలు వేయించాలి



**గరుగుబిల్లి, జూన్ 14, మేజర్ న్యూస్:** పశువులకు జబ్బవాపు వ్యాధి రాకుండా ఉండేందుకు ముందస్తుగా గ్రామపంచాయతీల్లో వైద్యశిబిరాలు నిర్వహించి టీకాలు వేయడం జరుగుతుందని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ వెల్లడించారు.మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి జబ్బ వాపు రాకుండా ఉండేలా టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా గ్రామాల్లోని పశువులకు జబ్బవాపు నివారణకు సంబంధించి టీకాలను పశువైద్య సిబ్బంది వేయడం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు పలురకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పశువుల్లో వచ్చే జబ్బ వాపు వ్యాధి మరియు గొర్రెలలో వచ్చే చిటికె వ్యాధుల నివారణకు విధిగా రైతులు టీకాలను వేయించాలన్నారు. జబ్బవ్యాపు వ్యాధి తెల్లజాతి రకాలైన ఆవులు ఎద్దులకు సోకుతుందన్నారు. అదేవిధంగా ఆరోగ్యంగా బలంగా ఉండే పశువుల్లో ఈవ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. తొలకరి చినుకులు పడిన అనంతరం ఉష్ణ ప్రాంతాలు, తేమగా ఉండే ప్రాంతాల్లో ఉన్న పశువులకు ఈవ్యాధి సోకుతుందని తెలిపారు. బ్యాక్టీరియావల్ల ఈజబ్బువాపు వ్యాధి వస్తుందన్నారు. కలుషితమైన ఆహారము తినడం వల్ల మరియు కలుషిత నీరు తాగడంవల్ల ఈవ్యాధి పశువులకు ఆశిస్తుందని చెప్పారు. మూగ జీవాలకు ఎటువంటి వ్యాధులు ప్రబలిన పశు వైద్య కేంద్రాల్లో, రైతు భరోసా కేంద్రాల్లో మందులు అందు బాటులో ఉన్నాయన్నారు. రైతులు విధిగా తమ పశువులకు టీకాలను వేయించాలని కోరారు.

### మండలంలో పెద్ద ఎత్తున

## యోగా కార్యక్రమాలు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 14, (మేజర్ న్యూస్) :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మండలంలో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్న నేపథ్యంలో, దానికి సన్నాహక చర్యలు మరియు యోగ అభ్యాసన క్రింద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు మండల ఇన్చార్జి తాసిల్దార్ శేఖరం ఆధ్వర్యంలో ఇరిడి గ్రామంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గుమ్మలక్ష్మీపురం బిఎస్ఆర్ కళింగ వైశ్య కళ్యాణ మండపంలో కూడా పెద్ద ఎత్తున మండలానికి సంబంధించిన వివిధ శాఖల సిబ్బంది, అధికారులు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా పిడి కనకదుర్గ నేతృత్వంలో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలంలో వివిధ సచివాలయాల పరిధిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రతి చోటా పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి యోగాలో పాల్గొన్నారు. పలు చోట్ల ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది భాగస్వామ్యమయ్యారు.

## అందరి ఆరోగ్యమే యోగాంధ్ర లక్ష్యం : ఎంపీడీవో



**గరుగుబిల్లి, జూన్ 14, మేజర్ న్యూస్:** అందరి ఆరోగ్యమే యోగాంధ్ర లక్ష్యమని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అధికారులతో పాటు ఆయా శాఖల అధికారులు యోగాంధ్ర కార్యక్రమమును చేపట్టారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లితో పాటు,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవో నాలి అర్జునరావు, కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి, సూపర్వైజర్ రౌతు లక్ష్మి, వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, మండల గృహ నిర్మాణ శాఖ జేఈ వంగపండు అఖిల్ నాయుడు, బెంకిలి శ్రీనువాసరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చింతాడ ఉదయ కుమారి, వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, మరియదాసు, కొప్పర రమేష్,అంగన్వాడి వర్కర్లు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి,మూడడ్ల స్వాతి, వివోఏలు ఇజ్జురోతు గౌరి, బొబ్బిలి జ్యోతి, తదితరులు యోగా చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో జి పైడితల్లి మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగా భాగం కావాలని పేర్కొన్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసేందుకు మండలం లోని ఆయా గ్రామ పంచాయతీల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్, బిజెపి నాయకులు పెదిరెడ్డి గౌరునాయుడు,తుమ్మగుంట శంక ర్రావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బం ది గుంట్రెడ్డి క్రిష్ణప్రసాద్, రామిశెట్టి నిర్మల, అలజంగి శ్రీకాంత్, డాకోజు సూర్యప్రభాకర్, గంట రామి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు కావలసిన వరి విత్తనం సరఫరా చేసేది ఎప్పుడు?



**పాలకొండ, జూన్ 14, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాలో పూర్తిగా వ్యవసాయ ఆధారం. అందులో ప్రధానంగా వరి సాగు సుమారు 1,75,000 ఎకరాలు సాగు అవుతుంది. వచ్చే ఖరీఫ్ సీజన్ గాను సుమారు ఐదున్నర టన్ల వివిధ రకాలైన వరివిత్తనం అవసరమై ఉన్నది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సాగు మొత్తంలో కేవలం 33 శాతం మాత్రమే వరి విత్తనాలు సరఫరా చేయడం ఆనవాయితగా మారింది. ఉత్తరాంధ్రలో అత్యధికంగా సాగు చేస్తున్న సంపద మసూరి అత్యధిక భాగం వరి పంట సాగు అవుతున్నది. కానీ పాలకపాక్షాలు మారుతుండొచ్చు గాని వారి విధానంలో మాత్రం రైతుకు కావలసిన వరి విత్తనాలను సరఫరా చేయడంలో పాలకులు విఫలమవుతూ ఉన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అన్ని రకాల వరి విత్తనాలు సుమారు ఐదున్నర టన్నులు కావలసి ఉంది కానీ ప్రస్తుతానికి సుమారు రెండెంపావు టన్నులు మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపు కోవడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రైతు కావలసిన ప్రధాన విత్తనమైన సంపదమసూరి ప్రైవేట్ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రైతుకు దాపురుస్తుంది. ప్రతి విత్తనాలు ప్రైవేటు వారి దగ్గర కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది ఒక్క గింజ కూడా ప్రభుత్వం సరఫరా చేయకపోవడం విడ్డూరంగా ఉంది. కౌలు రైతులకు భూ యజమాంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డు ఇచ్చి పంట రుణాలు ఇవ్వాలని అప్పలనాయుడు డిమాండ్ చేశారు. పాల్గొన్నవారు కిమిడి రామ్మూర్తి కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు. బచ్చల పారినాయుడు, మజ్జి సన్యాసినాయుడు, బచ్చల గౌర్నాయుడు, గంద్రేటి గురువులు తదితరులు ఉన్నారు.

## తల్లికి వందనంతో మా పిల్లల్ని బాగా చదివించుకుంటాం





**పార్వతీపురం, జూన్ 14, మేజర్ న్యూస్ :** చంద్రబాబు ప్రభుత్వం అందించిన తల్లికి వందనం పథకంతో మా పిల్లల్ని బాగా చదివించుకోగలుగుతామని పలువురు తల్లులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం నిధులు ప్రభుత్వం మంజూరు చేయడంతో తల్లులు ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఈ పథకం ద్వారా మా పిల్లల భవిష్యత్తుకు ఇబ్బంది ఉండదని పలువురు తల్లులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ఒక్క పిల్లకే అమ్మఒడి పేరుతో ఆర్థిక సాయం చేసేదని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అందరు పిల్లలకు తల్లికి వందనం పేరుతో సాయం చేయడం గొప్ప విషయమని పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన రూప, లక్ష్మి తదితరులు ఆనందం వ్యక్తం చేశారు. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని అందరికీ 13,000 చొప్పున నిధులు తన ఖాతాకు జమ అయ్యాయని వారు ఆనందంతో చంద్రబాబు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే విజయ చంద్ర కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు గొట్టపు వెంకట నాయుడు పాల్గొన్నారు

## తల్లికి వందనం కొందరికే కాదు... అందరికీ ఇవ్వాలి



**పార్వతీపురం, జూన్ 14, మేజర్ న్యూస్ :** కొందరికే కాదు అందరికి తల్లికి వందనం ఇవ్వాలని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కొందరికే కాదని అందరికీ వర్తింపచేయాలని కోరారు. శనివారం మండలంలోని నర్సిపురంలో ఇద్దరు విద్యార్థులు ఉన్న తల్లిదండ్రులకు తల్లికి వందనం పడకపోవడం తో వారు సచివాలయన్ని సందర్శించి అడగడంతో అన్ లైన్ లో పది ఎకరాలు వ్యవసాయ భూమి ఉందని చూపిస్తున్నట్లు పేర్కొన్నారు. నిజానికి వారికి ఎలాంటి భూమి లేకపోవడంతో తల్లిదండ్రులు విస్మయం చెంది. తమ పిల్లలకు తల్లికి వందనం పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరగా బదులుగా సచివాలయ అధికారులు తమ చేతుల్లో ఏమీ లేదని తెలియజేయడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ లాంటి పరిస్థితిల్లో నిబంధనల పేరుతో అధిక మంది విద్యార్థులను అనర్హులుగా ప్రకటించడంపై కుటమి ప్రభుత్వ తీరు పట్ల రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారంలో కి వస్తే ఎటువంటి షరతులు లేకున్నా విద్యార్థులందరికీ 15000 ఇస్తామని మాట ఇచ్చి ,ఇప్పుడు కొరత పెట్టి 13000 ఇవ్వడం విచారకరం అన్నారు. ప్రభుత్వం మాటలు ఆకాశాన్ని తాకుతున్నాయి గాని ఆచరణలు కనీసం గడప దాటే పరిస్థితి లేదన్నారు.తక్షణమే ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

## యోగాతో మానసిక ప్రశాంతత



**గరుగుబిల్లి, జూన్ 14, మేజర్ న్యూస్:** యోగాతో మానసిక ప్రశాంతత ఉంటుందని మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో యోగాంధ్ర మాసోత్సవా లలో భాగ ముగా శనివారం గ్రామ సచివాల యం అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఎంపీపీ రామారావు పాల్గొన్నారు. యోగా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ రామారావుతో పాటు, అధి కారులు తదితరులు యోగాసనాలు వేశారు.అనంతరం ఎంపీపీ రామా రావు మాట్లాడుతూ నిత్య జీవితం లో యోగా భాగం కావాలని యోగా చేయడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు.భారతీయ సంస్కృ తి సాంప్రదాయాలలో యోగా ప్రధాన మైనదన్నారు.ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు.ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ఉల్లా సము, ప్రశాంతత, ఆరోగ్యం లభి స్తాయని ఎంపీపీ ఉరిటి రామారావు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సచి వాలయ సిబ్బంది రెడ్డి కుంతి, వెలు గు వివోఏ గులిపల్లి అనురాధ పాల్గొన్నారు.




## జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు



**పార్వతీపురం, జూన్ 14, మేజర్ న్యూస్ :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జిల్లాలో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు జరిగాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈ నెల 21వ తేదీన నిర్వహిస్తున్న నేపథ్యంలో, దానికి సన్నాహక చర్యలు మరియు యోగ అభ్యాసన క్రింద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లావ్యాప్తంగా 3,800 ప్రదేశాల్లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రతి చోటా పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి యోగాలో పాల్గొనడం విశేషం. ఈ ఏర్పాట్లను సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, స్థానిక అధికారులు చేపట్టగా, పలు చోట్ల ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది భాగస్వామ్యమయ్యారు. కాగా యోగా కార్యక్రమంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని, గర్భిణీలను మినహాయింపు చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునివ్వడంతో వారిని ఈ కార్యక్రమంలో మినహాయించారు.

## మురుగునీరుతో నిండిపోయిన దేవాలయం



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 14 (మేజర్ న్యూస్):** కురుపాం మెయిన్ రోడ్డు బస్టాండ్ లో ఉన్న త్రినాధ స్వా మి దేవాలయంలో దేవుడు విగ్రహాలు కూడా మురుగునీరుతో నిండిపోవ డంతో భక్తులు, ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురుపాం లో రోడ్లు భవ నాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన సిమెంటు రోడ్డు పనులు సక్రమంగా పూర్తి కాకపోవడంతో కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్డుపై పడిన వర్షపు నీరు దేవాలయంలోకి వెళ్ళిపోతుంది. రోడ్డు నిర్మించి కాలువలు నిర్మించకపోవడంతో వర్షపు నీరు,మురుగు నీరు స్థానిక త్రినాధ స్వామి ఆలయంలోకి చేరిపోయింది. దీంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా జరగడం రెండోసారైనా అధికారులు పట్టించుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి కురుపం బస్టాండ్లో కాలువలను నిర్మించి వర్షపు నీటికి అడ్డు లేకుండా నిర్మాణం చేపట్టాలని ప్రజలు భక్తులు కోరుతున్నారు.

## నేటి నుంచి డిఏ జుగా అవగాహన కార్యక్రమాలు: శ్యామ్‌ప్రసాద్



**పార్వతీపురం, జూన్ 14, మేజర్ న్యూస్ :** జిల్లాలో నేటి నుంచి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డిఎ జెజియుఎ) అవగాహన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా అధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 15 నుంచి 30 వరకు డిఏ జుగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గిరిజనులకు ముఖ్యంగా ఆదివాసి గిరిజనులకు కావలసిన అవసరాలను గుర్తించి ధ్రువపత్రాలను జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిఏ జుగా నిర్వహణపై సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమాలను అమలుచేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలో సేవలు, మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని అన్నారు. గ్రామ స్థాయి, క్లస్టర్ స్థాయి శిబిరాల ద్వారా వివిధ సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో అందించే దిశగా ఈ కార్యక్రమం ఉద్దేశించబడిందని వివరించారు. ఈ రెండు కార్యక్రమాలను ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించుటకు జూన్ 15వ తేదీ నుంచి కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా వివిధ రకాల సేవలను అందించాలని ఆదేశించారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్ ,కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, కిసాన్ క్రెడిట్ కార్డ్ పియం కిసాన్ కార్డులు, జన్ ధన్ ఖాతా,పిఎం జెజెబివై, పిఎం ఎస్ బివై బీమా కవరేజ్, వృద్ధాప్య,వితంతు,దివ్యాంగ సామాజిక భద్రత పింఛన్లు, ఉపాధి హామీ, పియం విశ్వకర్మ, ముద్ర తదితర జీవనోపాధి పథకాలు, పిఎం యంవివై, ఇమ్యునైజేషన్ తదితర స్త్రీ శిశు సంక్షేమ ప్రయోజనాలు మొదలైనవి అందించడం జరుగుతుందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన పేర్కొన్నారు. పివిటిజి గృహాలు, గిరిజన గ్రామాలను గుర్తించడం, గ్రామ స్థాయి / క్లస్టర్ స్థాయి శిబిరాలను నిర్వహించడం, ఆరోగ్యం, ఆహారం, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, వ్యవసాయం, రెవెన్యూ ఇతర విభాగాల సమన్వయంతో ప్రచార కాలంలో తదితర కార్యకలాపాలు చేపట్టాలని అన్నారు. ఆధార్, ఇ - కెవైసి డాక్యుమెంటేషన్ సంబంధిత సేవల కోసం సంబంధిత విభాగాలు పనిచేస్తాయని, గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఆధార్ లో నమోదు కాని వారిని అంగన్వాడీ సిబ్బంది నమోదు చేయించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖలు జూన్ 15వ తేదీ నుంచి జరిగే అవగాహన శిబిరాల్లో వారికి ధ్రువపత్రాలను అందజేయాలని, మండల స్థాయి అధికారులు ఇందులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం



**పాలకొండ, జూన్ 14, మేజర్ న్యూస్:** ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ నాగభూషణం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాతలను ఎంత ఉత్సాహంతో పాల్గొనేటట్టు చేయడంలో క్రియా ఆర్గనైజేషన్ మురళి జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కార్యనిర్వాహన కమిటీ సభ్యులు పొట్నూరు రమేష్ శిల్లా బ్రహ్మాజీ గాయత్రీ నర్సింగ్ కాలేజ్ మేనేజ్మెంట్ మరియు ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది కీలక పాత్ర వహించారు గాయత్రి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు మరియు సోషల్ మీడియా ఇన్స్టాగ్రామ్ లో వచ్చిన కథనాల చూసి అధికంగా యువత రావడం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు శనివారం జరిగిన రక్తదాన శిబిరంలో మొత్తం 35 యూనిట్లు వచ్చినట్లు తెలిపారు బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి శివ ప్రకాష్ డాక్టర్ రాజీవ్ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ కే చిరంజీవి డాక్టర్ డాక్టర్ జె రవీంద్ర కుమార్ నర్సింగ్ సూపర్నెంట్ సోఫియా సౌదామని ఐ సి టి సి సిబ్బంది శ్రీహరి నాయుడు గోవింద్ డి ప్రసాద్ బ్లడ్ సెంటర్ సిబ్బంది ఆర్ సత్యనారాయణ కే.సత్యన్నానాయుడు సహాయకులు ఎస్ కామేశ్వరరావు దివ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే

సూర్య
www.suryaa.com

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..

బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## 'తల్లికి వందనం' తల్లిదండ్రులకు భరోసా పిల్లలకు భద్రత



**పాచిపెంట/సాలూరు, జూన్ 14, మేజర్ న్యూస్:** చదివే పిల్లలు ఒకే ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం ఇస్తామని మాట ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు నెరవేర్చడం జరిగిందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. శనివారం స్థానిక మంత్రి కార్యాలయం వద్ద విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పాఠశాలలు తెరిచిన రోజే, పిల్లలకు కొత్త పుస్తకాలు, యూనిఫారం, బెల్ట్, బూట్లు, సాక్సులు పిల్లలకు అందజేశారు. స్కూల్స్ తెరిచిన మొదటి రోజే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకంలో నాణ్యమైన కిట్లు ఇచ్చిన విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ అని అన్నారు. ఏపీలో ప్రతి పేదింటా పండుగ వాతావరణం నెలకొంది. ఇద్దరు పిల్లలుంటే 26 వేలు, ముగ్గురు ఉంటే 39 వేలు, నలుగురు ఉంటే 52 వేలు, ఒక్కరే ఉంటే 13 వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు జమ అయిపోగా... అదే సమయంలో ఒక్కొక్క విద్యార్థికి 2000 చొప్పున పాఠశాలల అభివృద్ధి కోసం కలెక్టర్ల ఖాతాల్లో డబ్బులు జమ అయిపోయాయి. జగన్ 42 లక్షల మంది విద్యార్థులకు ఇస్తే, కూటమిలో చంద్రబాబు నాయుడు గారు 67 లక్షల మంది విద్యార్థులకు ఇస్తున్నారు గత ప్రభుత్వంలో మంత్రులుగా పని చేసిన వారు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో 82 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అంటున్నారు. అందులో అంగన్వాడీ, %ాఖ+, ఖఖ+% పిల్లలు ఉంటారు. వాళ్ళు ఈ పథకానికి అర్హులు కాదని తెలియదా ? దీనికి సంబంధించి పూర్తి ఆధారాలు మా దగ్గర ఉన్నాయి. ఇలాంటి దొంగ లెక్కలు చూపించి ఫేక్ ప్రచారం చేస్తున్నారు. అర్హులు ఎంత మంది ఉన్నారో, అంత మందికీ మేము తల్లికి వందనం ఇస్తాం. ఇందులో రెండో ఆలోచనే లేదు. ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని జగన్.. కూటమి ప్రభుత్వం 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే.. ఆపేందుకు 24 కేసులు తన మనుషులతో దాఖలు చేయించాడు జగన్. నిరుద్యోగులు అంటే ఎందుకు ఇంత కక్ష. "తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు లోకేష్ ఎకౌంటులో పడుతున్నాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారు. మీకు 24 గంటలు టైం ఇస్తున్నాం%ౌా% దమ్ముంటే, అది నిరూపించండి. లేదంటే తప్పు అయిపోయిందని ఆ స్టేట్మెంట్ వెనక్కి తీసుకోండి. లేదంటే, మీ పైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. మీ ఫేక్ ప్రచారం పై కఠినమైన చర్యలు ఉంటాయి" రాష్ట్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. పిల్లలకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో, "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం"లో సన్నబియ్యంతో స్కూల్స్ తెరిచిన తొలిరోజే వండి విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నారు. ఇది కూటమి ప్రభుత్వం.. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం.. ఎక్కడా కూడా గతంలో లాగా దిష్టిబొమ్మ లెక్కన ఫోటోలు, పేర్లు ఉండవు.. కేవలం రాష్ట్ర ప్రభుత్వ రాజముద్ర ఉంటుంది.. ఎందుకంటే అది ప్రజల ఆస్తి.. 200 పింఛన్ 1000 రూపాయలు చేసినా... 1000 రూపాయల పింఛన్ 2000 చేసినా... 3000 పింఛన్ ఒకేసారి 4000 చేసి 3 నెలల ముందుది కూడా కలిపి ఇచ్చినా... ఇంటిలో చదువుకునే బిడ్డలు ఎంతమంది ఉంటే అంతమందికీ తల్లికి వందనం ఇచ్చినా... జగన్మోహన్ రెడ్డి లాగా బటన్ నొక్కి తప్పించుకోలేదు.. ముక్కుతూ, మూలుగుతూ ఇవ్వలేదు ! నాటి కంటే 50% ఎక్కువ సంక్షేమం... ప్రభుత్వోద్యోగుల జీతాలు ఆగలేదు, పెన్షన్లు ఆగలేదు !! బటన్లు నొక్కుతున్నామంటూ ఆర్భాటపు ప్రకటనలు లేవు, ఊకదంపుడు ఉపన్యాసాలు లేవు%ౌా% ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డల్ని తరలించి అట్టహాసంగా సభలు జరపడంలేదు !! చెట్లను కొట్టి, పరదాలు కట్టి సభలు జరపలేదు.. కానీ తల్లుల ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి 4 వేల పింఛన్ తో అవ్వా తాతల బోసినవ్వులు, 6 వేల పింఛన్ తో దివ్యాంగుల ఆనందోత్సాహాలు, గుంతలు లేని రోడ్లు, గృహిణులకు 3 ఉచిత సిలిండర్లు, వందల కోట్ల సీఎంఆర్ఎఫ్ సహాయాలు, వేలకోట్ల పారిశ్రామిక పెట్టుబడులు, పరుగులు పెడుతున్న పోలవరం పనులు, ఉత్సాహంతో ఊపందుకుంటున్న రాజధాని నిర్మాణాలు, రాష్ట్రానికి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు, ఇంకా ఎన్నో.... ఎన్నెన్నో.. ఆర్థికంగా వెనుకబడి, చితికి పోయిన రాష్ట్రాన్ని విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు గారు తన ముందు చూపుతో, తెలివితేటలతో, పట్టుదలతో, కష్టపడి ఇవన్నీ ఒక్క ఏడాదిలో ఆవిష్కరించారు... మోడీ గారు మరియు పవనన్న భాగస్వామ్యంతో చంద్రబాబు నాయుడు గారు చరిత్ర సృష్టించారు.. గత అరాచక ప్రభుత్వ 5 ఏళ్ల నిర్వేదం నుంచి... నూతనోత్సాహంతో ప్రారంభమైంది నవశకం !! ఈ నాలుగేళ్లలో జగనాసురుడి పీడ పూర్తిగా తొలగిపోవాలని కోరుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాలూరు పట్టణ, మండల మరియు పాచిపెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**గరుగుబిల్లి, జూన్ 14, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని...ఈమేరకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సూపర్ సిక్స్ పథకాల లో భాగంగా గురువారం విడుదల చేసిన తల్లికి వందనంతో విద్యార్థుల తల్లుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నా మని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మండల పరిధి లోని సంతోషపురం గ్రామ పంచాయ తీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) అన్నారు.మండల పరిధి లోని సంతోషపురం గ్రామ పంచా యతీలో శనివారం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా పథకం మంజూరైన తల్లులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య మరియు ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈసందర్భంగా జరిగిన సమా వేశంలో సర్పంచ్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు) మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం చేయడంతో అన్ని వర్గాల ప్రజల నుండి ఆనందం వ్యక్తం అవు తోందని పేర్కొన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా ఒక ఇంట్లో ఎంత మంది చదువుకుంటున్న పిల్లలు ఉన్నా అందరికీ పథకం అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కు తుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం పట్ల ప్రజల్లో ఆదరాభిమానాలు మరింత పెరిగా యని వెల్లడించారు.గత వైసీపీ ప్రభు త్వం కారణంగా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ అక్కా,చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తల్లికి వందనం పథకంను అమలు చేయ డం శు భపరిణామమని సర్పంచ్ అంబటి తవిటినాయుడు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికివందనం పథ కముతో తమ పిల్లలను చక్కగా చదివించుకునేందుకు అవకాశం కలిగిందని సంతోషపురం గ్రామానికి చెందిన అంబటి జగ్గునాయుడు, అంబటి శోభారాణి,తదితరులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు సన్న బియ్యాన్ని అందుబాటులో తెచ్చిన కూటమి ప్రభుత్వం



**లక్కవరపుకోట, జూన్ 14 (మేజర్ న్యూస్):** టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా విద్యార్థులకు సన్న బియ్యం అందజేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది ఇప్పటికే ప్రభుత్వ బాలురు వస్తూ గృహానికి పాఠశాలలకు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుంది . పాఠశాలలు హాస్టల్స్ ప్రారంభ సమయానికి సన్న బియ్యం చేరుకోవడంతో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు ఇంతకుముందు సప్లై చేసే బియ్యం కొంచెం లావుగా విద్యార్థులకు తినేందుకు ఇబ్బందికరంగా ఉండేదని సన్న బియ్యం పాత బియ్యం కంటే కొంచెం తినడానికి వీలుగా ఉంటుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఎల్కోట బాలురు వస్తు గృహానికి సన్న బియ్యం చేరుకోవడం జరిగింది అలాగే కొత్త పాత్రలు వంట సామాగ్రి విద్యార్థులకు కావలసిన పెట్టెలు ప్లేట్లు ఇతర వస్తువులు పాఠశాల ప్రారంభానికి ముందే చేరుకున్నాయని హాస్టల్ వార్డెన్ గౌర్నాయుడు తెలిపారు హాస్టల్లో భవన మరమ్మతులు చేపడుతున్నామని పనులు దాదా పూర్తి కావస్తున్నాయని ఆయన అన్నారు హాస్టల్లో చేరే విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాటు ఆహారం దుస్తులు పడుకునేందుకు ప్రత్యేకమైన బెడ్లు ప్రభుత్వం ముఖ్యంగా అందజేస్తుందని పుస్తకాలు అన్ని ఉచితంగా అందజేస్తామని తెలిపారు నాది జరిగిన పదో తరగతి పరీక్షల్లో హాస్టల్ విద్యార్థులు 90% వుత్తి ర్ణత తో పాటు మంచి మార్కులు సాధించారని ఆయన తెలిపారు క్యాటగిరి వైజ్ సీట్లు కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు

## రావివలస సచివాలయంలో యోగా కార్యక్రమం



**గరుగుబిల్లి, జూన్ 14, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావి వలస గ్రామ సచివాలయం కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో శనివారం యోగాంధ్ర ఽ ా ం ్ య ( ఽ ్ వ ు ం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న అరకు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు మరియు రావివలస ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) మాట్లాడుతూ డబ్బులు కంటే ఆరోగ్యం ముఖ్యం అని అన్నారు.ప్రతిరోజు సూర్య నమ స్కారాలు చేయడం వల్ల చక్కటి ఆరోగ్యాన్ని అందిస్తుందని పేర్కొ న్నారు. ప్రతి ఒక్కరికి యోగా అల వాటుగా మారాలన్నారు.ప్రతిరోజు యోగాను కనీసం అరగంట చేయడం వల్ల యోగాపై శ్రద్ధ పెరిగి చక్కటి యోగాను చేసుకునే అవకాశం లభి స్తుందని భరత్ కుమార్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో యోగా యొక్క ఆవశ్యకత ఎంతో ఉందని ఈ మేరకు ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు మాట్లాడుతూ యోగా ద్వారా వ్యక్తిత్వ వికాసము పెరుగుతుందని, ప్రతి కుటుంబంలో యోగా భాగం కావాలని తద్వారా సమాజంలో బలపడాలని ఆకాం క్షించారు.అదేవిధంగా యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో గొర్లి కిషోర్ కుమార్, గుంట్రెడ్డి సత్యనా రాయణ, వైద్య సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

## యువత సైబర్ నేరాలు, మత్తు పదార్థాల నివారణపై అవగాహన కలిగి ఉండాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 14 (మేజర్ న్యూస్):** యువత సైబర్ నేరాలు, మత్తు పదార్థాల నివారణ, రోడ్డు భద్రత, బాల్య వివాహాలు వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని ఎలివింగ్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. హరి అన్నారు. శనివారం రాత్రి ఆయన ఎలివిన్ పేట సర్కిల్ పరిధిలో ఉన్న జెకె పాడు గ్రామంలో గిరిజన యువతకు అవగాహన కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో గిరిజన యువత సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మత్తు పదార్థాల నివారణ, రోడ్డు భద్రత చర్యలపై అవగాహన కలిగి ఉంటే గ్రామాలలో ప్రచారం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. దీంతో గ్రామాలు అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన యువతకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను, వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ బి.శివప్రసాద్, ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లికి వందనంనకు దూరమైన సర్పంచులు: సత్యనారాయణ



**బొబ్బిలి, జూన్ 14: మేజర్ న్యూస్:** గ్రామ సర్పంచ్ లను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గా గుర్తించడం వలన వారి పిల్లలకు తల్లి కి వందనం గుర్తించలేదని సర్పంచ్ ల సంఘ గౌరవ అధ్యక్షులు బొద్దల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం జాబితాలో గౌరవ సర్పంచ్ ల పేర్లను అనర్హుల జాబితా లో ఉంచడం జరిగింది.గౌరవ సర్పంచ్ లందరికీ ప్రభుత్వం 3000 రూపాయలు గౌరవేతనం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.అయితే 3 వేల రూపాయలు గౌరవ వేతనానికే ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేస్తూ తల్లికి వందనం తొలగింపు జాబితా నందు సర్పంచ్ పేర్లు చేర్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.సర్పంచ్ లందరినీ అనర్హులుగా ప్రకటిస్తూ అనర్హుల జాబితా లో విడుదల చేయడం జరిగింది. తల్లికి వందనం సర్పంచుల పిల్లలకు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**చీపురుపల్లి జూన్ 14 మేజర్ న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పేరుతో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆర్థిక సహకారం అందించినందుకు పట్టణంలోని కొత్త గవిడి వీధిలో విద్యార్థుల తల్లిదండ్రులు చంద్రబాబునాయుడు చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామ మల్లిక నాయుడు సూచనలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతూ తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గవిడి నాగరాజు, గవిడి భారతి, సేనపతి కనకరాజు, శ్రీనివాసరావు, రాము నాయుడు, కోలా రాము, గవిడి సాయి, చిలుకూరి శేఖర్, గవిడి జయ, గవిడి రూపవతి, మహిళలు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దైనందిన జీవనశైలిలో యోగా భాగం కావాలి



**గరుగుబిల్లి, జూన్ 14, మేజర్ న్యూస్:** దైనందిన జీవనశైలిలో యోగా భాగం కావాలని మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పం చాయతీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు) అన్నారు. అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్స వంలో భాగంగా సంతోషపురం గ్రామ పంచాయతీలో అధి కారులు నిర్వ హించిన యోగాంధ్ర కార్యక్రమంలో సర్పంచ్ తవిటినాయుడు పాల్గొన్నా రు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) మాట్లాడుతూ యోగా కార్యక్రమంకు ప్రతి ఒక్కరూ ప్రోత్సా హం ఇవ్వాలని పిలుపునిచ్చారు. "మన దైనందిన జీవనశైలిలో యోగా భాగమైనప్పుడే శారీరకంగా,మాన సికంగా ఆనందకరమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. యోగా మన ఆరోగ్యానికి మెరుగైన మార్గ మని, యోగా భారతీయ ప్రాచీన సంప్రదాయమన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని ఇందుకు యోగా సాధన గొప్ప ఫలితాలు ఇస్తుంద నడంలో సందేహం లేదన్నారు. యోగా ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు,ఒత్తిడిని జయించేందు కు గొప్ప సాధనమని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున యోగా కార్య క్రమాలు చేపట్టడం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చా రు. ఈకార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ గాడి వెంకట నాయుడు, అంబటి పురుషోత్తం నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని పరామర్శించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి జూన్ 14: మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం గతవారం అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు (బేబీ నాయన), మాజీ ఎమ్మెల్యే మరియు బుడా చైర్మన్ తెంటు లక్ష్మి నాయుడు , ఏపీ మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు కలిసి పల్లా శ్రీనివాసరావుని వారి స్వగృహమందు పరామర్శించడం జరిగింది.

## గిరిజన యూనివర్సిటీని రెల్లిలోనే ఏర్పాటు చేయాలి : శ్రీనివాసరాజు



**కొత్తవలస జూన్ 14 మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కేంద్ర గిరిజన విశ్వ విద్యాలయాన్ని మండలం లోని రెల్లి రెవెన్యూ అప్పన్న దొరపాలెం పంచాయతీలోనే నిర్మించాలని లక్కవరపుకోట మండలం బీమాలి గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు కమ్మెళ్ల వెంకట సత్యనారాయణ రాజు (శ్రీనివాసరాజు) డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం స్థానిక జంక్షన్లో మూడు రోడ్ల కూడలి వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 లో రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం పేరిట రైతులు దగ్గర నుండి 526 ఎకరాలు భూములు సేకరించి శంకుస్థాపన చేశారు. అనంతరం వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మరో చోటికి తరలించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేసిన చోటే విశ్వవిద్యాలయం నిర్మిస్తామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారని నేడు ఆ మాటకి కట్టుబడి ఇక్కడే నిర్మాణం చేయాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఇక్కడ నుండి విశ్వవిద్యాలయాన్ని తరలిస్తున్నప్పటికీ కోళ్ల లలిత కుమారి స్పందించకపోవడం విడ్డూరమన్నారు . యూనివర్సిటీ నిర్మాణం అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి ల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు

## నేడు ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరా బంద్




**నెల్లిమర్ల, జూన్ 14, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ఆది వారం విద్యుత్ సరఫరాను ని లిపి వే తన యన్ నట్లు టౌన్ డివిజన్ ఈఈ పి త్రినాథ్ శనివారం తెలిపారు. మండలంలో కొండగుంపాం, గరికిపేట, పూతికపేట గ్రామాలకు ఉదయం 8 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. వినియోగదారులు గమనించాలని సూచించారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**బాడంగి, జూన్ 14, మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రారంభించిన "తల్లికి వందనం" కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన పొందుతోంది. ఈ పథకం కింద తమ పిల్లలకు మేలు జరుగుతుందని భావించిన వాడాడ గ్రామ విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామ యువకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిపట్ల కృతజ్ఞతగా చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని యువకులు మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. చంద్రబాబు గారి నిర్ణయం లక్షలాది కుటుంబాలకు భరోసానిచ్చిందని వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడే ఈ ఆర్థిక సహాయ పథకం పట్ల తల్లిదండ్రుల్లో సంతృప్తి నెలకొంది. ముఖ్యమంత్రికి కృతజ్ఞతగా వారు పాలు అభిషేకిస్తూ, వందనంగా తమ ప్రేమను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## కామ్రేడ్ మార్పు బాలకృష్ణమ్మ సేవలు చిరస్మరణీయం



**బొబ్బిలి, జూన్ 14, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ ఉద్యమ ధృవతార, నేడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న ఎన్నో సౌకర్యాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు, మాజీ శాసనమండలి సభ్యులు మార్పు బాలకృష్ణమ్మ జయంతి పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బొబ్బిలి లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో కామ్రేడ్ మార్పు బాలకృష్ణమ్మకు ఘనంగా నివాళులు అర్పించడమైనది. బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు శ్రీ సీర సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) రాష్ట్ర, జిల్లా బాధ్యులతో పాటు, బొబ్బిలి, బాడంగి , తెర్లాం, రామభద్రపురం మండలాల బాధ్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాడంగి మండల విద్యాశాఖాధికారి శ్రీ పి. లక్ష్మణదొర మాట్లాడుతూ ఉపాధ్యాయుడు బ్రతకలేని బడిపంతులు స్థాయి నుండి ఉన్నతంగా బ్రతికే గలిగే స్థాయికి రావడానికి ముఖ్య కారకులైన కా. మార్పు బాలకృష్ణమ్మ నిస్వార్ధ సేవలు ఉపాధ్యాయ లోకం మరువలేనివని కొనియాడారు. విజయనగరం జిల్లా అధ్యక్షులు ఎం. బలరాం నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల హక్కుల కోసం ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు మార్పు పోరాటాలు, కృషి మరువలేనివని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీ పువ్వల ధనుంజయ్ రావు సమాజ శ్రేయస్సు, విద్యా ప్రగతి, ఉపాధ్యాయ సంక్షేమం లక్ష్యాలుగా నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) ను మార్పు ఆశయాలకు అనుగుణంగా అందరం ముందుకు సాగాలని కోరారు. విశ్రాంత ఉపాధ్యాయులు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ మార్పు తో తనకున్న అనుబంధాన్ని, అనుభవాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి వెంకటనాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గంట సత్యనారాయణ గారు, సిహెచ్ రామరావు, జిల్లా కార్యదర్శి కె. సత్యారావు, బొబ్బిలి మండలం ప్రధాన కార్యదర్శి డి సుధాకర్ రావు, తెర్లాం మండల అధ్యక్షుల కె. గోపాలకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు సీనియర్ కార్యకర్తలు బోను విజయ భాస్కర రావు, ఎ. లక్ష్మణ, కె. సూర్యనారాయణ, వి. కృష్ణమూర్తి, కె.శ్రీనివాస రావు,మరియు నాలుగు మండలాల ఉపాధ్యాయులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజానికి స్ఫూర్తి ...రక్త దాతలే: రాజు



**బొబ్బిలి,జూన్ 14: మేజర్ న్యూస్:** సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు రక్త దాతలేనని రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు అన్నారు. రక్త దాతల దినోత్సవ సందర్భంగా బొబ్బిలి రోటరీ క్లబ్ సభ్యులుగా రోటరీ మరియు వివిధ రక్తదాన శిబిరాల్లో అత్యధిక సార్లు రక్తదానం చేసిన రొటేరియన్స్ ను సత్కరించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింద్రీ శ్రీనివాసన్ (43 సార్లు)శ్రీ హరి(38 సార్లు)శంకర రావు (42సార్లు) లను శనివారం రోటరీ కార్యాలయం లో రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు, కార్యనిర్వహన కార్యదర్శి కె రామ కృష్ణ, సెక్రటరీ ఎలెక్ట్ శివ కాంత్ సర్వీస్ చైర్ కృష్ణ మోహన్ లు వారిని దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. సభ్యులు పాల్గొన్నారు. రక్త దాతలే నిజ హీరోలని, ప్రాణ దాతలని, సమాజానికి స్ఫూర్తి అని జె సి రాజు అన్నారు.

## ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన జలపాల రాము



**పరవాడ, జూన్ 14, మేజర్‌న్యూస్:** మండలం కలపాక పంచాయతీలో ఉపాధి హామీ కార్మికులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం తో శనివారం జనపాల రమణమ్మ జ్ఞాపకార్థం కుమారుడు జనపాల రాము మానవతా దృక్పథంతో సుమారు 130 మంది ఉపాధి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ఆనందం వ్యక్తం చేసి ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

## తాళ్లపాలెం నాగార్జున సిమెంటు కంపెనీలో నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం




**కశింకోట, జూన్ 14, మేజర్‌న్యూస్:** తాళ్లపాలెం గ్రామంలో ఉన్న నాగార్జున సిమెంటు కంపెనీలో "నషా ముక్తి భారత్ అభియాన్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఐ కె. లక్ష్మణ్ రావు హాజరై, ప్రసంగించారు. ఆయన పాల్గొన్న ఉద్యోగులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలు, నషా ముక్త సమాజ నిర్మాణం గురించి వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్స్ గురించి పూర్తి సమాచారం అందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరికీ తమ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు చెప్పకూడదని సూచించారు.

## విద్యుత్ పీడర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రావికమతం, జూన్ 14, మేజర్‌న్యూస్:** కొత్తకోట సబ్ స్టేషన్ పరిధి దొండపూడి విద్యుత్ ఫిడర్ లో సోమవారం విద్యుత్ సరఫరాకు పాక్షికంగా అంతరాయం ఏర్పడు తుందని మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈ ఫిడర్ పరిధిలో ఉన్న విద్యుత్తు సరఫరా లైన్ లో పలుచోట్ల విద్యుత్ తీగలపై చెట్టుకొమ్మలు వాలి పోయినందున తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. దీనిని నివారించేందుకు సోమవారం చెట్లు కొమ్మలను తొలగించనున్నామని ఆయన తెలిపారు. ఈ కారణంగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని చెప్పారు. ఈ కారణంగా దొండపూడి, అర్జాపురం ఆర్ కొత్తూరు, కిత్తంపేట, మచ్చవానిపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు వినియోగదారులు ఈ అసౌకర్యనికి సహకరించాలని కోరారు.



# బెల్ట్ తీయరా?

## సంతబొమ్మాళి లో బెల్ట్ షాపుల జోరు

### బెల్ట్ షాపులకు వేలం పాటలా?

### ఏ గ్రామాలకు మద్యం కిక్

### ఏ నెలసరి ముడుపులతో ఎక్సైజ్, పోలీసుల మౌనం



**శ్రీకాకుళం /సంతబొమ్మాళి, జూన్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. లైసెన్సు వైన్ షాపుల ద్వారానే బెల్టు షాపులకు సరుకు రవాణా కావడంతో ఈ బెల్ట్ రాకెట్ మూడు గ్లాసులు 6 సీసాలుగా సాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో ఐదు లైసెన్స్ వైన్ షాపులు ఉంటే మండలంలో వందలకు పైగా బెల్ట్ షాపులు నడుస్తున్నట్లు తెలుస్తోంది. బెల్ట్ షాపు వారు సీసా పై ఎమ్మార్పీ రేటు కంటే రూ. 50 అదనంగా వేసి సొమ్ము చేసుకుంటున్నట్లు మందుబాబులు ఆరోపిస్తున్నారు. అయితే వైన్ షాపు వద్ద ఒక వ్యక్తికి మూడు సీసాలకు మించి ఇవ్వరాదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ వందల సంఖ్యలో బెల్ట్ నడిపే వారికి మందు బాటిల్లు వైన్ షాపు వారే సరఫరా చేయడం విశేషం. అది కూడా బెల్టు షాపు వారికి వైన్ షాప్ వారు పది రూపాయలు అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారని బహిరంగ విమర్శలు ఉన్నాయి. మండలంలో ఇంత పెద్ద ఎత్తున ఈ బెల్ట్ షాపులు అమ్మకాలు జరుగుతుంటే అటు ఎక్సైజ్ వారు గాని ఇటు పోలీసులు గాని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు సార్వత్ర వినిపిస్తున్నాయి. మండలంలో ప్రతి గ్రామంలో ఎవరెవరు ఈ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు, వారికి ఏ లైసెన్సు వైన్ షాపు వారు సహకరిస్తున్నారు పూర్తి వివరాలు పోలీసులకు ఎక్సైజ్ శాఖకు తెలిసినప్పటికీ ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కాని ప్రశ్నగా మారిందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నెలసరి ముడుపులు అందడంతోనే ఈ మౌనం అంటూ పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు అధికార పార్టీ నాయకులు ఇలాగే మానవహిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు కలలు కన్న ఆశయాలు బూడిదలో పోసిన పన్నీరే అవుతాయని గ్రహించాలి. ఇప్పటికైనా బెల్టు షాపులపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

**పలు గ్రామాల్లో బెల్టు షాప్ కు వేలం పాట:** మండలంలో ఇప్పటికీ పలు గ్రామాల్లో బెల్ట్ షాపుల కోసం లక్షల్లో వేలం పాటలు నిర్వహించి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. గ్రామాల అభివృద్ధి పేరుతో లైసెన్స్ షాపు యజమానులే గ్రామాల్లో వేలం పాటలు పంచాయతీ ద్వారా నిర్వహిస్తున్నారని బహిరంగ విమర్శలు ఉన్నాయి. మండలంలో ఐదు లైసెన్స్ మద్యం షాపులు పరిధిలో ఇప్పటికే చాలా గ్రామాల్లో ఈ వేలంపాట నిర్వహించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పలు గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ కూడా జరుగుతుంది. అనధికారంగా పంచాయతీలకు డబ్బులు కడుతున్నారని వినికిడి. బెల్ట్ షాపు కోసం వేలంపాటలో పాడిన వ్యక్తికి గ్రామాల్లో ప్రతి మద్యం బాటిల్ పై రూ. 20 నుంచి 50 వరకు అమ్ముకునే అవకాశం కల్పిస్తున్నట్లు మందు బాబుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే బెల్టు షాపు కోసం వేలంపాట వేసిన గ్రామాలకు ఎక్సైజ్ , పోలీస్ అధికారులు వచ్చి తీసుకోవలసినవి తీసుకొని వెళ్ళిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా ఒక గ్రామాన్ని చూసి మరో గ్రామం బెల్టు షాపుల కోసం వేలంపాటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ అధికారులు ఒక పక్క చెబుతూ మరోపక్క గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకపక్క దాడులు చేస్తామని అంటూ మరోపక్క షాపు యజమానుల ద్వారా బెల్ట్ షాపులు నిర్వహించడం చూస్తే ఆశ్చర్యం కలిగిస్తుందని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మండలంలో పుట్టగొడుగుల్లా వెలసిన బెల్ట్ షాపులపై ప్రభుత్వం చెబుతున్నట్లు సంబంధిత అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బెల్ట్ షాపులు మూసివేతకు చర్యలు చేపడుతున్నాము:ఎక్సైజ్ సీఐ గాయత్రి. కోటబొమ్మాళి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులు లేకుండా చర్యలు చేపడుతున్నాము. తీరప్రాంతాలలో , గ్రామాలలో బెల్టు షాపులు కొనసాగుతున్నాయని ఫిర్యాదులు వస్తుంటే వాటిపై నిఘా పెంచాము. మా టీములు అపరిమతంగా ఉన్నాయి. ఎవరికైనా సమాచారం ఉంటే పక్కా రుజువులతో మమ్మల్ని సంప్రదిస్తే తక్షణ చర్యలు తీసుకుంటాము. బెల్టు షాపులు పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు, అలాగే సంబంధిత వైన్ షాప్ లైసెన్స్ రద్దు చేస్తాము.

## ప్రతి రోజు యోగా చేద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం

### యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 14, మేజర్‌న్యూస్:** ఉద్యోగులు ప్రతి రోజు యోగా చేయడం వల్ల వారి ఆరోగ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరూ విధిగా రోజు యోగ సాధన చేసినట్లయితే ఉద్యోగులు రోగాలు బారిన పడకుండా ఆరోగ్యాంగా జీవిస్తారని. ప్రతి ఉద్యోగి నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చన్నారు. ఉద్యోగులు క్రమం తప్పకుండ రోజు అరగంట విధిగా యోగాసానాలు వేయడం వలన ఉద్యోగులు ఆరోగ్యవంతగా ఉండడమే కాకుండా ఉత్సాహంగా విధులు నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆధ్వర్యంలో చేపట్టిన యోగా ప్రదర్శన కార్యక్రమం శనివారం ఉదయం కాలేక్టరేట్ కార్యాలయ ఆవరణలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కింది స్థాయి ఉద్యోగులతో నిర్వహించారు. ఈ యోగా ప్రదర్శనలో యోగ గురువులు ఆర్ శ్రీను, బి.అప్పారావు లు కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగాలోని ఆసనాలు బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ కూడా చేసి చూపించి జిల్లా కలెక్టర్, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ కె లావణ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి మరియు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కింది స్థాయి ఉద్యోగులతో యోగాసనాలు వేయించారు. ఈ యోగా ప్రదర్శన లో జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ కె లావణ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె మనోరమ, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్ వి రమణ, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కింది స్థాయి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**పాయకరావుపేట, జూన్ 14, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మరియు నర్సీపట్నం ఎస్ డి పి ఓ పి.శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు పాయకరావుపేట సబ్ ఇన్స్పెక్టర్ జే. పురుషోత్తం మరియు సిబ్బంది పాయకరావుపేట తిరుమల కాలేజీలో "నషా ముక్త భారత్ అభియన్" డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రక్త దానం తో - వేరొకరికి ప్రాణదానం

### కాశీబుగ్గ డిఏస్పీ వెంకట అప్పారావు



**పలాస, జూన్ 14, మేజర్‌న్యూస్:** రక్త దానం తో వేరొకరికి ప్రాణదానం చేసిన వారము అవుతామని కాశీబుగ్గ డిఏస్పీ వెంకట అప్పారావు తెలిపారు. శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పలాస కాష్యూ లేబర్ మరియు రైస్ మిల్లర్స్ కార్మిక భవనం వద్ద ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాశీబుగ్గ డిఏస్పీ వెంకట అప్పారావు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 20 యూనిట్ ల రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఏస్పీ వెంకట అప్పారావు మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఒకరి రక్తం మరొకరికి ప్రాణం పోస్తుంది అంటే ఆ కుటుంబానికి వెలుగుని స్తుందని అలాంటి రక్తదానానికి ప్రతి ఒక్కరూ మరింత ముందుకు రావాలని కోరారు. అలానే పలాస పరిసర ప్రాంతాలలో ఆ నలుగురు ట్రస్ట్ చేపడుతున్న రక్తదాన కార్యక్రమాలు ఎంతో అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు సానా. ఈశ్వరరావు, టెంక. తేజేశ్వరరావు, రాజు, నరేష్, మన్మధ, వేణు కాష్యూ లేబర్ యూనియన్ అధ్యక్షులు అంబటి. కృష్ణమూర్తి, సింహాచలం, రాము, నాగేశ్వరరావు, మోహన్ ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సాయి, సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ భాస్కర్ కు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం పురస్కారం



**కోటబొమ్మాళి, జూన్ 14, మేజర్‌న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్, ఫిల్మ్ డబ్బింగ్ ఆర్టిస్ట్, ఆల్ ఇండియా రేడియో బి గ్రేడ్ గాయకుడు కె భాస్కరరావు కు డా. ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం స్మారక పురస్కారం వరించింది. శ్రీకాకుళం జిల్లా జి బి ఏ (ఘంటసాల, బాలు, ఆనంద్) స్వరమాధురి వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ వారు ఈ అవార్డును ఈ యనకు ప్రకటించారు . గడచిన మూడు దశాబ్దాల కాలంలో గాయకుని గా తను చేసిన సామజిక సేవలతో పాటు తన ప్రతిభా పాటవాలను గుర్తించి తనని ఈ పురస్కారానికి ఎంపిక చేసారు. ఈ నెల16 సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని బాపూజీ కళామందిర్ లో జరగ బోయే బాలూ గాన సంగీత విభావరి కార్యక్రమంలో భాస్కర్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. గతంలో ఈయన హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో లలిత సంగీతం డిప్లమా కోర్స్ లో ఉత్తమ విద్యార్థి పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే ప్రముఖ లలిత సంగీత ఉద్దండ పండితులు శ్రీ పాలగుమ్మి విశ్వనాథం, శ్రీ ఎం చిత్తరంజన్, శ్రీ బండారు చిట్టిబాబు మాష్టార్ల వద్ద శిష్యరికం చేసి యున్నారు. వీటితో పాటు తను శాస్విత సభ్యుడిగా కొనసాగుతున్న ఫిల్మ్ డబ్బింగ్ కళాకారుల సంఘంలో ఉత్తమ పార్లమెంటేరియన్ సత్కారాన్ని పొందియు న్నారు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న ఈ జి బి ఎ సాంస్కృతిక సంస్థ ప్రశంసా పూర్వకంగా ఈయనకి ఈ పురస్కారాన్ని అందిస్తుంది. ప్రస్తుతం ఈయన ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా కొనసాగుతూనే పార్ట్ ట్కెం ప్రాతిపదికన కోటబొమ్మాళి జెడ్ పి బాలికోన్నత పాఠశాలలో డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈయనకి దక్కిన ఈ పురస్కారం పట్ల జిల్లా వ్యాప్తంగా పలువురు అధికార ప్రముఖులు, జర్నలిస్టులు, ఉపాధ్యాయులు , కళాకారులు పెద్దయెత్తున హర్షాతిరేకాలు వెలిబుచ్చుతున్నారు.

## వరాహ లక్ష్మీ నరసింహ గుడిలో యాలాల ప్రవచనాలు



**కొత్తూరు, జూన్ 14, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మహాసింగి గ్రామం లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం లో ప్రముఖ అధ్యాత్మిక తత్వ ప్రవచన కర్త ఏలాల శ్రీనివాసరావు చేసిన ప్రసంగం పలువుర్ని ఆకట్టుకొంది. ప్రవచనాలు అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకోసం అన్న ప్రసాదాల సౌకర్యం ఆలయ కమిటీ నిర్వహించింది. ఈ కార్యక్రమం గోగుల ప్రసాద నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రసాద నాయుడు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమాన్ని రిటైర్డ్ ఉద్యోగులు సంఘం మాజీ అధ్యక్షులు శెట్టి భానోజీరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఆధ్యాత్మిక తత్వ ప్రవచనాల కర్త ఏలాల శ్రీనివాసరావుకు గోగుల ప్రసాద నాయుడు, శెట్టి భానోజీరావు, ఆప్తాలామిక్ ఇప్పిలి జానకిరామయ్య జ్ఞాపికను అందజేశారు. దేవాలయం ప్రధాన ద్వారం తలుపులు శాంత్రో లోకనాధం తన ఆర్థిక సహాయం తయారు చేయించి వితరణ చేశారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు



**కోటబొమ్మాళి, జూన్ 14, మేజర్‌న్యూస్:** శనివారం స్థానిక కోర్టు న్యాయవాధుల సంఘం అధ్యక్షుడు ఎల్. శ్రీనివాస్ హాడ్కో కాలనీలో మాదక ద్రవ్యాలపై గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను క్రయవిక్రయాలు జరిపినా, వినియోగించినా కఠిన శిక్షలు వేయటం జరుగుతుందని, మాదక ద్రవ్యాలలో వివిధ రకాలున్నాయి. నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి, మారిజువానా, కొకైన్, ఎల్.ఎస్.డి. మొదల్కెనవి ముఖ్యమైనవి. ద్రవ్యాలు నల్ల బజారులో అందుబాటులో ఉంటున్నాయని,. వీనికి వివిధ ప్రాంతాలలో సంకేత నామాలతో చలామణీ అవుతుంటాంయని, ఇలా అక్రమ వ్యాపారాలు దొంగ రవాణాకు పాల్పడుతూ కోట్లాది రూపాయల్ని గడిస్తుంటే, పేదవారు వాటిని వినియోగిస్తూ చెడిపోయి దేశానికి ద్రోహం చేస్తున్నారన్నారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారని, ఒకసారి దీనికి బానిసల్కెన తర్వాత ఎంతటి అకృత్యాలు, నేరాలు చేయడానికి వెనుకాడరని,. మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్టెన్సస్ చట్టాన్ని చేసింది. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## యోగాతోనే ఆరోగ్యం



**కోటబొమ్మాళి, జూన్ 14, మేజర్‌న్యూస్:** యోగాతోనే ఆరోగ్యం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరికీ దైనందిన జీవితంలో యోగా అనేది ఒక భాగం కావాలని జాతీయ ఉపాధిహామీ ఏపీవో జి. హరిప్రసాద్ అన్నారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆయన శనివారం మండలంలో గల కస్తురిపాడు గ్రామంలో ఉపాధిహామీ వేతన దారులతో యోగా పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ 20న షిరిడి సాయిబాబా 16వ వార్షికోత్సవం



**కోటబొమ్మాళి, జూన్ 14, మేజర్‌న్యూస్:** మండలం చిన్న హరిశ్చంద్ర పురం శ్రీ పంచ థామక్షేత్రంలో కొలువుదీరిన సద్గురు శ్రీ షిరిడి సాయిబాబా 16 వ వార్షికోత్సవం ఈనెల 20 వ తేదిన అంగరంగ వైభవం గా నిర్వ హించబడుతుందని ఆలయ ధర్మకర్త ఉప్పాడ కనకరాజు శనివారం తెలిపారు. 20వ తేదీ శుక్రవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, కుంకమ పూజలు నిర్వహించటం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి మధ్యాహ్నం నిర్వహించిన అన్నసంతర్పణలో భాగంగా మీ వంతు సహాయ సహకారాలు అందించి స్వామి వారి ప్రసాదం స్వీకరించి స్వామి అనుగ్రహం పొందగలరని ఆయన కోరారు.

## ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయండి-ప్రాణ దాతలు కండి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత



**శ్రీకాకుళం, జూన్ 14, మేజర్‌న్యూస్:** మనిషి ప్రాణానికి రక్తం ఎంతో అవసరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత వెల్లడించారు. శనివారం ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా రిమ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి శరీరంలో సుమారు ఆరు లీటర్లు రక్తం ఉంటూ నిరంతర శరీరంలోని వివిధ భాగాలు చేరుతుందన్నారు. రక్త కణాల వయసు 120 రోజులు మాత్రమే ఉంటుందన్నారు. 120 రోజులు తర్వాత కమేణా రక్త కణాలు నశించిన తర్వాత కొత్త రక్త కణాలు ఎముక మజ్జి నుండి పుట్టూకొస్తాయని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియని చెప్పారు. రక్త దానం చేయడం వలన మరొక వ్యక్తి ప్రాణం నిలబడుతుందన్నారు. పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం పోతుందని, రక్తం పోయిన తర్వాత మనిషి ప్రాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అలాంటి సమయంలో రక్తం అందించాలన్నారు. జిల్లాలో 6 రక్త సేకరణ కేంద్రాలు ఉన్నాయని వీటి ద్వారా రక్త సేకరణ జరుగుతుందన్నారు. ప్రమాదాలు జరిగిన వ్యక్తులకే కాకుండా సికిల్ సెల్, తలసేమియ?, తదితరులకు రక్తం సరఫరా చేస్తున్నట్లు వివరించారు. ప్రతీ ఒక్కరూ రక్తదానం దానం చేయాలని పిలుపునిచ్చారు. అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్, ప్రభుత్వ ఆసుపత్రి ఇన్ చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ డీ. పార్వతి, తదితరులు మాట్లాడారు. ఆసుపత్రి పరిపాలనాధికారి డాక్టర్ బి. రాజశేఖర్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.సునీత ఎన్.సి.సి. కెప్టెన్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాతలే నిజమైన ప్రాణదాతలు



**మెలియాపుట్టి, జూన్ 14, మేజర్‌న్యూస్:** రక్తదాతలే నిజమైన ప్రాణదాతలని, బ్రహ్మకుమారి సుధారాణి అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మెలియాపుట్టి మండలం చేపర త్రీలోక్ భవనం లో బ్రహ్మకుమారిస్ వారి ఆధ్వర్యంలో సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని, ఒకరి రక్తం మరొకరికి ప్రాణం పోస్తుందంటే, ఆ కుటుంబానికి వెలుగునిస్తుందన్నారు. రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమములో బ్రహ్మకుమారీలు మోహిని, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పరిరక్షణకై గళమెత్తిన మేధావి వర్గం




**అక్కయ్యపాలెం, జూన్ 14, మేజర్‌న్యూస్:** గ్రంధాలయాలతో జ్ఞానం, విజ్ఞానమే కాదు మానవ పురోగతికి దోహదపడతాయని మాజీ వైస్ ఛాన్సలర్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ సభ్యులు ఆచార్య కె.యస్.చలం అన్నారు. దేశంలో హిందీ తర్వాత స్థానంలో ఉన్న తెలుగు లో పుస్తకాల ప్రచురణ తగ్గిపోతుందని, పబ్లిషింగ్ సంస్థలు కూడా మూతపడుతున్నాయి అన్నారు. గ్రంథాలయ ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక శనివారం "మేధా మథనం" పేరిట విశాఖ పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన చర్చా గోష్టి లో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ పుస్తకంతో తనకు గల అనుబంధాన్ని వివరించారు. పుస్తకాల వల్లే తాము ఈ స్థాయికి వచ్చాం అన్నారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలుగులో పుస్తక ముద్రణలు తగ్గి పోయాయన్నారు. కేరళలోని గ్రంథాలయ నిర్వహణా తీరును తెలియజేస్తూ,మన రాష్ట్రంలోని వెనుకబాటు తనాన్ని చెప్పారు. ఇందులో ప్రభుత్వ లోపమే కాదు,మన లోపము కూడా ఉందన్నారు.ప్రభుత్వ మీద ఒత్తిడి తీసుకురావాలసిన అవసరం ఉందని,ప్రజలను సమాయత్తం చేయవలసిన అవసరం ఉందన్నారు. గ్రంధ్రాలయాల అభివృద్ధికి స్థానిక సంస్థల పాత్ర తీరకమైందన్నారు. ప్రజల నుంచి గ్రంథాలయ సెస్ వసూలు చేస్తున్నా లైబ్రరీలకు నిధులు విడుదల చేయట్లేదు అన్నారు. గ్రంథాలయాలు ప్రస్తుతం ప్రభుత్వ ఆదరణ లేక దీనావస్థలో ఉండడం చేత, విజ్ఞులైన వారు వాటిని చూస్తూ ఉదాసీనత తో విడిచిపెడితే తెలుగు జాతి తన జ్ఞాన దృష్టిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయి అన్నారు. ఆ సమయంలో ప్రజలను చైతన్య పరచడానికే గ్రంథాలయ ఉద్యమం పుట్టిందన్నారు.1930 లోనే ఇది ప్రారంభమైంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాల దిశ దశ - ప్రజల కర్తవ్యం అన్న అంశంపై వారి వారి అభిప్రాయాలను, సూచనలను, భవిష్యత్తు కార్యాచరణను నిర్దేశించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు వెనుక బడి ఉండడం వలన సమాజానికి కలిగే నష్టాన్ని వివరించారు. గ్రంథాలయ నిధులు దుర్వినియోగాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపారు. ప్రభుత్వ బాధ్యతలను గుర్తు చేశారు. విజయవాడలో జరిగిన సమావేశ వివరాలను సభ ముందుంచారు. ఇది తాత్కాలిక ఉద్యమం కాదని నిత్య పోరాటమన్నారు. మాజీ ఉపకులపతి, ఆంధ్ర రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రొక్కం సుదర్శన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు పురోగతికి చిహ్నాలని,మానవ అభివృద్ధికి అవి నాంది పలుకుతాయని అన్నారు. గ్రంథాలయాలు ప్రజల ఆస్తిగా భావించాలన్నారు. వీటిని అభివృద్ధి చేస్తే ప్రజలకు సంక్షేమ కార్యక్రమం చేసినట్లేనని భావించాలన్నారు. ముఖ్యంగా ఆర్థిక వనరులు లేక గ్రంథాలయాల పురోగతి ఆగిపోయింది అన్నారు. పుస్తకాలు కొనే శక్తి లేని వారికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని వివరించారు. జీవీఎంసీ నుంచి గ్రంథాలయాలకు 117 కోట్లు బకాయి ఉందని తెలిపారు. 2024 -25 సంవత్సరానికి 25 కోట్లు రావాల్సి ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ పై ఒత్తిడి తెస్తే ప్రత్యేక గ్రాంట్ గ్రంథాలయులకు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. మాజీ విసి, ఆచార్య హెచ్.లజపతిరాయ్ ఉపన్యసిస్తూ గ్రంథాలయాల్లో విద్యార్థులు చదువుకునే విధంగా అలవాటు చేయాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే ఇది విధిగా జరగాలని సూచించారు. పిల్లలుచే ఎక్కువగా పుస్తకాలు చదివించాలంటే, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను సంసిద్ధ పరచవలసి ఉందన్నారు. ప్రజలను చైతన్యపర చాలన్నారు. దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఫౌండర్ వైస్ ఛాన్సలర్ ఆచార్య వై. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా ఉందో తెలియజేయాలన్నారు. గ్రంథాలయ సెస్ గురించి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు.చదివే అలవాటు తగ్గి పోయిందని,పుస్తక ప్రాధాన్యతను గుర్తించాలని అభిప్రాయ పడ్డారు. ప్రొఫెసర్ జి. నాగేశ్వరరావు పూర్వ వైస్ ఛాన్సలర్ ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎమ్.వి.యస్.శర్మ ఎడిటర్ ప్రజాశక్తి బుక్ హౌస్ మాట్లాడుతూ, రీజనల్ లైబ్రరీ దీనావస్థ ను వివరించారు. యువతను భాగస్వామ్యం చేసి ఉద్యమం నడపాలన్నారు. పుస్తకం యొక్క ప్రాధాన్యతను చెప్పారు. రైటర్స్ అకాడమీ, ఛైర్మన్ వి.వి.రమణమూర్తి మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా కేంద్ర గ్రంథాలయం స్థలం దురాక్రమణ ను వెల్లడించారు.అసెంబ్లీ, ప్రభుత్వ సమావేశాల్లో గ్రంథాలయ ప్రస్తావన ఉండేటట్లు చూడవలసిన అవసరం ఉందన్నారు. ప్రక్క రాష్ట్రాల్లో ఉన్నట్లు మన రాష్ట్రంలో గ్రంథాలయ ప్రగతి లేకపోవడం దురదృష్టకరం అన్నారు. విద్యార్థులకు స్వేచ్ఛ లేని కార్పొరేట్ కళాశాలలు పై దృష్టి పెట్టాలన్నారు.అధికారులు ఎప్పుడు కప్పుడు గ్రంథాలయాలు పై రివ్యూ జరపాలన్నారు. గ్రంథాలయాలు అభివృద్ధికి లీడర్ పత్రిక ముందు ఉంటుందన్నారు. నల్లి ధర్మారావు జర్నలిస్టు సాహితీ వేత్త చెబుతూ, గ్రంథాలయ చరిత్రను వివరించారు. ప్రాచీన గ్రంథాలయాలును పరిరక్షించాలని కోరారు. సాహిత్య రంగంలో జరిగిన నష్టాన్ని ప్రస్తావించారు. డా.డి.వి. సూర్యారావు. జాయింట్ సెక్రటరీ విశాఖ పౌర గ్రంథాలయం ప్రసంగిస్తూ గ్రంథాలయాలు పత్రి కలును కొనుక్కునే పరిస్థితిలో లేవన్నారు. ప్రభుత్వ పథకాలు ఎందులోనూ గ్రంథాలయం లేదన్నారు. రచయితలు ఉన్నారు కానీ పాఠకులు లేరని, దానిపై దృష్టి పెట్టాలన్నారు. బి.ఎల్.నారాయణ అధ్యక్షులు పౌర గ్రంథాలయ సేవాసమితి మాట్లాడుతూ, జిల్లా గ్రంథాలయ దురాక్రమణ ఘటనను గుర్తు చేశారు.సాహితీవేత్త మేడా మస్తాన్ రెడ్డి, శిరేల సన్యాసిరావు ఎడిటర్ విశాఖ సంస్కృతి మాస పత్రిక కె.నరసింహం ఎడిటర్ సమాజ హిత డైలీ. బద్రి కూర్మారావు జానపద కళాపీఠం. డా.జైపాల్,జయదేవ్ హరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సభా నిర్వాహణలో విశాఖపట్నం విజయనగరం శ్రీకా కుళం ఉమ్మడి జిల్లాల కన్వీనర్లు బసు పోతన, విశాఖ జిల్లా కన్వీనర్ బుడుమూరి సూర్యా రావు, శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ రత్నాల బాలకృష్ణ విజయనగరం జిల్లా కన్వీనర్ ఉప్పల అప్పలరాజు ప్రధాన కార్యదర్శి అరసం విశాఖ జిల్లా పాల్గొన్నారు.

## వాకర్స్ సభ్యులు బార్ అధ్యక్షులుగా ఎన్నికైన జనార్ధన్ రావుకు సన్మానం



**భీమునిపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్:** స్థానిక జమ్మి చెరువు అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ ఆధ్వర్యంలో యన్. జనార్ధన రావు "బార్ అధ్యక్షులు" గా ఎన్నికైన శుభ సందర్భంగా వాకర్స్ సభ్యులు అందరూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనార్ధన రావు మాట్లాడుతూ త్వరలో సబ్ కోర్టు భీమిలి లో ఏర్పాటు కోసం ప్రయత్నం జరుగుతోంది అని అలాగే జమ్మి చెరువు పార్క్ ఆధునీకరణకు అధికారులతో సమీక్షిస్తామని తెలియజేశారు అయిదుసార్లు బార్ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు జనార్ధనరావు సేవలు కొనియాడారు. సభ్యులు శంకర్ కుమార్, దత్తి ఈశ్వరరావు, వెంకటరావు, మూసా, వర్మ, సత్యనారాయణ రెడ్డి కార్యక్రమం నిర్వాహకులు సంకురుభుక్త జోగారావు, హేమంత్ శేఖర్, శేష తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియంలో యోగా కార్యక్రమం




**భీమునిపట్నం, జూన్ 14, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 8 గంటలకు అధిష్టానం మరియు మన భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచనలమేరకు 2వ వార్డు గాడు చిన్నికుమారిలక్ష్మి ఆధ్వర్యంలో గోరింటాపౌల్ట్రీ దారి, గొల్లలపాలెం మధ్యలో గల ఇండోర్ స్టేడియంలో యోగా కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జీరు సత్యం,చోడిపిల్లి సాయి,చేట్ల గురుమూర్తిరెడ్డి, జీరు అప్పలరెడ్డి, సరిగడ గోపిరెడ్డి, పిట్టవెంకటరావు, జోగ సన్యాసిరావు, బర్ల రాయలు,బర్ల సూర్యనారాయణ, ముగడ సురేష్, బర్ల సాయి, బర్ల సన్యాసిరావు, బోయి లక్ష్మణ్ కూటమి నాయకులు, కార్యకర్తలు 2వ వార్డు ఆర్. పి. లు, సచివాలయం సిబ్బంది అందరూ హాజరయ్యారు.

## తల్లికి వందనం అమలుపై కూటమి నాయకులు హర్షం



**కోటబొమ్మాళి, జూన్ 14, మేజర్‌న్యూస్:** ఎన్నికల హామీలలో భాగంగా తల్లికి వందనం అమలు చేసిన తరుణంలో కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలోగల ప్రకాశ్‌నగర్ కాలనీలో టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్ అద్వర్యంలో శనివారం కూటమి నాయకులకు మహిళలు పాలాబిషేకం చేశారు. ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా ఇంట్లో ఎంతమంది చదువుకున్న విద్యార్ధులు ఉంటే వారి అందరికి రూ. 15వేలు చొప్పున్న ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం తల్లి ఖాతాలలో డబ్బులు వేసిన కూటమి నాయకులకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## దళితులపై దాడులను ఖండించిన అంబేద్కర్ ఆశయ సాధన సంఘం

### - ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ - దేవరాపల్లిలో మండల కమిటీ సమావేశం



**దేవరాపల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు,దళిత బాలిక, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను తీవ్రంగా ఖండిస్తూ మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం తీర్మానం చేసింది. స్థానిక రైవాడ అతిథి గృహం వద్ద శనివారం మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల సంఘ అధ్యక్షులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉమ్మడి రిజర్వేషన్లతో కలిసి మెలిసి ఉన్న ఎస్సీలను వర్గీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. క్రిమిలేయర్ చట్టాన్ని న్యాయపరంగా అడ్డుకొని, తమ పిల్లల భవిష్యత్తును కాపాడుకుంటామన్నారు. దళితులకు ఇచ్చిన ఎన్నికల హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం ఆపేసిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దళిత కాలనీల అభివృద్ధి కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు, భూమి కొనుగోలు పథకం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం గౌరవ అధ్యక్షులు కార్లి సాయి సుందర రావు, ప్రధాన కార్యదర్శి పతివాడ నాగభూషణం, సమన్వయకర్త సబ్బరపు మాలిబాబు, సంఘ ప్రతినిధులు పరవాడ అప్పారావు, కన్నాబత్తుల రాజు, తాడి ఎర్నాబాబు, కడారి రాజు , అంబేద్కర్ సేవా సంఘం నాయకులు రొప్పల రాజు, తెరపల్లి శ్రీరామ్, దొడ్డి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురం ఎమ్మార్వో కార్యాలయంలో యోగాభ్యాసం



**అచ్చుతాపురం, జూన్ 14, మేజర్‌న్యూస్:** పరిపాలనలో ఆరోగ్యవంతమైన జీవనశైలి అవసరమనే నమ్మకంతో, అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం ఎమ్మార్వో కార్యాలయం నుండి ఉప తహసీల్దార్ శ్రీ శ్యామ్ కుమార్ గారి నాయకత్వంలో యోగ శిక్షణలో కార్యాలయ సిబ్బంది చురుకుగా పాల్గొనడం ప్రశంసనీయంగా నిలిచింది. యోగఆంధ్ర కార్యక్రమం భాగంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల యోగ శిక్షణ శిబిరంలో ప్రాణాయామం, ధ్యానం, మనసు ఏకాగ్రత, ఒత్తిడి నియంత్రణ వంటి అంశాలపై నిపుణులు ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఉప తహసీల్దార్ శ్రీ శ్యామ్ కుమార్ గారు మాట్లాడుతూ – "ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా ఒత్తిడిలో పనిచేస్తుంటారు. అలాంటి వారు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగ సాధన చేయడం ఎంతో అవసరం. కార్యాలయ సిబ్బందంతా కలిసి పాల్గొనాలని నేను ప్రోత్సహించాను. ఇది విధుల్లో మరింత ఉత్తమ ఫలితాలకూ, వ్యక్తిగత శ్రేయస్సుకూ దోహదపడుతుంది" అని పేర్కొన్నారు. ఈ యోగ శిక్షణలో రెవెన్యూ నిరీక్షకుడు ఈశ్వర్ కుమార్, యంత్రలేఖకుడు రాకేష్ వర్మ, ముఖ్య సహాయకుడు శ్వేలిపల్లి, కనిష్ఠ సహాయకుడు లోవరాజు, మండల సర్వేయర్ శ్రీమతి జే. రాధ, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు (గ్రామ రెవెన్యూ అధికారులు), వీఆర్ఏలు (గ్రామ రెవెన్యూ సహాయకులు) తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అచ్చుతాపురం ఎమ్మార్వో కార్యాలయం తీసుకున్న ఈ చొరవ ఇతర ప్రభుత్వ శాఖలకు ఆదర్శంగా నిలుస్తోంది. యోగ సాధన ద్వారా ఉద్యోగులలో ఆరోగ్యపరమైన అవగాహన పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి ఇది తోడ్పడుతోంది.

## టిడిపి లోకల్ ఎన్నికల పరిశీలకులుగా పెదిరెడ్డి చిట్టిబాబు



**పాయకరావుపేట, జూన్ 14, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తుని నియోజకవర్గ లోకల్ ఎన్నికల పరిశీలకులుగా పాయకరావుపేట మాజీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణను శనివారం పెదిరెడ్డి చిట్టిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతకాయల రాంబాబు,కట్టా శ్రీను,వేములపూడి అప్పారావు,దువ్వ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భారీ వర్షంతో విద్యుత్తుకు అంతరాయం



**దేవరాపల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా ఏర్పడిన మేఘాలతో ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, వాగులు వంకలు పొంగి పోర్లయి. గాలి వానతో కురిసిన వర్షం కారణంగా మండల కేంద్రం దేవరాపల్లితో పాటు పలు గ్రామాలకు విద్యుత్తు అంతరాయం కలిగింది. అక్కడక్కడ పిడుగులు పాటు వలన ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

## శ్రీ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**అచ్చుతాపురం, జూన్ 14, మేజర్‌న్యూస్:** శనివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా. శ్రీ సత్య సాయి భజన మండలి హరిపాలెం ఆందలాపల్లి వారి ఆధ్వర్యంలో అనకాపల్లి ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ వారీ సౌజన్యంతో ఈ శిబిరమునకు 25 మంది రక్తదానం చేశారనీ శబరి నిర్వహకులు కర్రి ఆది నాగేశ్వరరావు తెలిపారు.

## మృతి చెందిన కుమార్ కి అంతిమ వీడ్కోలు



**మునగపాక, జూన్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన శరగడం కుమార్ (30) పరవాడ ఫార్మా కంపెనీలో ఎస్ ఎస్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ లో సేఫ్టీ ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తున్నాడు, బుధవారం అర్ధరాత్రి విష గ్యాస్ లీకై అక్కడే విధులు నిర్వహిస్తున్న సేఫ్టీ మేనేజర్ సరగడం కుమార్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందిన విషయం తెలిసిందే, మృతుని సోదరుడు ఇతర దేశాల్లో ఉండడం వలన శనివారం రావడం మధ్యాహ్నం అనకాపల్లి బైపాస్ నుంచి మృతుని కుమార్ స్నేహితులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీతో విషాద ఛాయలతో మునగపాక స్వగ్రామానికి ఊరేగింపుగా తీసుకెళ్లి వారి కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మునగపాక యువత, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు మునగపాక గ్రామం నుంచి అధిక సంఖ్యలో యువకులు తరలి వెళ్లారు, అలాగే మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వెటర్నరీ డాక్టర్ పద్మజ బదిలీ- ఘన సత్కారం



**మునగపాక, జూన్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి పశు వైద్యాధికారిణి డాక్టర్ పద్మజ ప్రభుత్వ బదిలీల్లో భాగంగా బుచ్చయ్యపేట గ్రామానికి బదిలీ అయ్యారు, శనివారం మునగపాక పశు వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ పద్మజ గన సత్కారం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నాగులపల్లి గ్రామంలో 2019 జూలైలో విధులు నిర్వర్తించి నాగులపల్లి, ఉమ్మలాడ, ఒంపోలు, గంగాదేవి పేట, జగ్గయ్యపేట అగ్రహారం గ్రామాలలో రైతులకు అనేక సేవలు అందించి ప్రజలలో సుస్థిర స్థానం సంపాదించారని అన్నారు, సన్మాన గ్రహీత డాక్టర్ జే పద్మజ మాట్లాడుతూ ఇక్కడ ప్రాంత రైతులు చూపే ఆధార అభిమానాలు వెలకట్టలైనవని, ఇక్కడ ప్రాంత రైతులంతా పాడిపైన జీవనాధారం సాగిస్తున్నారని, పాడి రైతుల పశు వులకు వైద్యం అందించడంలో నాకు సంతృప్తినిచ్చిందని, వారి చూపించే అభిమానమే నాకు ఆనందం కలిగించింది అన్నారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, గణపర్తి డాక్టర్ సమతా రాణి, గోపాలమిత్ర ఆర్ డి ఎస్ అప్పారావు, దాడి చిన్నారావు, స్టాపు కోదండరావ్, ఏ హెచ్ ఏ జోష్నా, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**రావికమతం, జూన్ 14 , మేజర్‌న్యూస్:** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఈ కమిటీ అనకాపల్లి జిల్లా ప్రతినిధి వెంకటరావు పిలుపునిచ్చారు. మండలం లో జెడ్ కొత్తపట్నం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 7న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పండగ వాతావరణం లో నిర్వహించాలని కోరారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న వర్గీకరణ ఫలితాలు దక్కించుకునేందుకు మాదిగల పిల్లల అందరిని ఉన్నత చదువులు చదివించాలని కోరారు.



## అన్నదాత సుఖీభవ పథకానికి బయోమెట్రిక్ తప్పనిసరి



**మెలియాపుట్టి, జూన్ 14, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం రైతన్నలకు అండగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని మెలియాపుట్టి మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ దానకర్ణుడు తెలిపారు. ఈ పథకం లబ్ధిదారులు రైతు సేవ కేంద్రాలలో ఈనెల 20వ తేదీ లోపల బయోమెట్రిక్ చేయించి కోవాలని మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు తెలిపారు. శనివారం మర్రిపాడు సి రైతు సేవ కేంద్రంలో పలువురూ రైతులకు బయోమెట్రిక్ నమోదు చేయించారు .రైతు సోదరులందరూ ఈ విషయాన్ని గమనించి ఈనెల 20వ తేదీ లోపల తమ గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రం లో గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద అన్నదాత సుఖీభవ పథకానికి బయోమెట్రిక్ పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తల్లికి వందనం హామీని నెరవేర్చాం: ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, జూన్ 14, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చి చదువుకున్న అందరి పిల్లలకి ఈ పథకం అందించగలిగామని శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. ఏడు రోడ్ల కూడలి వద్ద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల్లో ఈ తల్లికి వందనం పథకం ఎంతో మేలు చేస్తుందని ఎన్నికల హామీల్లో భాగంగా ఆ కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వాళ్లందరికీ తల్లికి వందనం పథకం గుర్తింపు చేస్తామని మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేశారని అన్నారు. ఈ పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు ఆర్థిక స్వావలంబన పొందాలని పిల్లల్ని చదివించుకునేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేస్తున్నారని శంకర్ తెలిపారు.

అటువంటి మహానాయకుడు వద్ద శాసన సభ్యునిగా పనిచేయడం గర్వకారణంగా ఉందని ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పూర్తిస్థాయిలో అమలు చేయగలిగామని ఇది రాష్ట్ర చరిత్రలోనే ఓ గొప్ప విషయమని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా తల్లిదండ్రులకు ఎంతో మేలు కలుగుతుందని ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు జరుగుతుందని అన్నారు. ఎన్నో లక్షల కుటుంబాలు ఈ పథకం ద్వారా మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు స్వాతి శంకర్, తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు తల్లితండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూడిమడకలో చెత్త తొలగింపు పనులు

**అచ్యుతాపురం, జూన్14, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం:మండలం లోని పూడిమడక గ్రామం ప్రధాన రహదారికి ఇరువైపులా మరియు గ్రామంలో పలు చోట్ల పేరుకుపోయిన చెత్తను జేసీబీ సాయంతో ట్రాక్టర్ల ద్వారా శనివారం తొలగించడం జరిగింది అని, వాహనాలు ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ ప్రక్రియ జరుపుతుండగా.. అక్కడకక్కడ కొందరు బహిరం గంగానే చెత్త వేస్తున్నారని,చెత్తను తీసుకుని వెళ్లే వాహనాలు పైన చెత్త వేయడం ద్వారా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోగలుగుతామని, త్రాగునీరు వోల్వోలో చెత్త మరియు ప్లాస్టిక్ బాటిల్స్ ను పడేయడం వల్ల అందరూ ఇబ్బంది పడవాల్సి వస్తుందని సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ తెలిపారు. రోడ్డు వెంబడి చెత్త చెదారం ఉన్న పరిసరాలను శుభ్రం చేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## అంధకారంలో మేడివాడ
## పట్టించుకోని విద్యుత్ సిబ్బంది

**రావికమతం, జూన్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ మేడివాడ లో గత కొంతకాలంగా రాత్రి వేళలో అంధకారం కొనసాగుతుందని గొర్లె సాంబశివ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం సమయములో లో ఓల్టేజీ తో ఫ్యాన్ కూడా తిరగని పరిస్థితి, రాత్రి సమయంలో అంధకారం నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను రావికమతం మండలం విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి లికిత పూర్వకంగా తీసుకెళ్ళినప్పటికీ పట్టించుకోలేదని సాంబశివ మండిపడుతున్నారు. మేజర్ పంచాయతీ అయిన తమ గ్రామానికి లైన్మెన్ లేరని మండల ఏఇ కి పిర్యాదు చేస్తే పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే విద్యుత్ సబ్ స్టేషను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.



## ఆదివాసీ ట్రస్ట్ లో చోటు చేసుకున్న పరిణామాలపై విచారణ



**చింతపల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్:** ఆదివాసి ట్రస్ట్ లో ఇటీవల కాలంలో చోటు చేసుకున్న పరిణామాలపై అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఆయన వేసిన విచారణ బృందం అంతర్ల గ్రామంలోని ఆదివాసి ట్రస్ట్ ప్రధాన కార్యా లయంలో శుక్రవారం సుదీర్ఘం గా విచారణ జరిపారు. ఆ ట్రస్ట్ చైర్మన్ కే బాలం పడాల్, ఉపా ధ్యక్షుడు చిన్నబ్బాయి, కార్య దర్శి వండలం బాలయ్య ల సహా మరో ఎనిమిది మంది డైరెక్టర్లు, పలువురు సభ్యుల ను సుదీర్ఘంగా విచారించారు. ఈ నివేదిక ను జిల్లా కలెక్టర్ కు సమర్పించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ మన్యప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమ మే లక్ష్యంగా ఏర్పాటు అయిన తమ ట్రస్ట్ లో 2,40,000 మంది సభ్యులు ఉన్నారని, ఒక్కొక్క సభ్యుని వద్ద సభ్య త్వ నమోదు కోసం 250 రూపాయల చొప్పున వసూలు చేయడం జరిగిందన్నారు. ఎంతో సాఫీగా నడుస్తున్న ఆదివాసి ట్రస్ట్ లో కొంత మంది అసాంఘిక శక్తులు చేరి తమ స్వప్రయోజనాల కోసం ట్రస్ట్ ను బజారుకు ఈడ్చారన్నారు. ఉపాధ్యక్షుడు చిన్నబ్బాయి, కార్యదర్శి బాలయ్యల ఖాతాలలో కోటి 38 లక్షల 50 వేల రూపాయలు జమ చేశాన ని, అవి తీసి సభ్యులకు ఇవ్వ వలసి ఉండగా, ఆ డబ్బు తీసి ఇవ్వాలని కోరిన తనపై చిన్నబ్బా యి, బాలయ్య లు తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా,ట్రస్టు పై ఆరోపణలు చేశారని, దీనిపై విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ ను కోరిన మీదట శుక్రవారం తమ ట్రస్ట్ ప్రధాన కార్యాలయంలో అధికారులు విచారణ నిర్వహించా రని ఆయన తెలిపారు..

## తల్లిదండ్రులను ప్రతి ఒక్కరు గౌరవించాలి
## ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం టౌన్, జూన్ 14, మేజర్‌న్యూస్:** నాన్నే నా మొదటి హీరో అని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ప్రతి ఒక్కరు తల్లిదండ్రు లను గౌరవించాలన్నారు. జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం నగరంలోని పిఎన్ కాలనీలో గల జోయ్ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ లో శనివారం ముందస్తుగా ఫాదర్స్ డే వేడుకలను నిర్వహించారు. జోయ్ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ చిన్నారుల సమక్షంలో ఎమ్మెల్యే గొండు శంకర్ కేక్ కట్ చేసి వారికి అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ పిల్లల కోసం కనపడే కష్టం అమ్మ చేస్తుందని ,కనపడని శ్రమ నాన్న చేస్తుంటారన్నారు. అమ్మ ప్రేమ చూపులకి చిక్కేదికాగా ,నాన్న మమకారం గుండెల్లో దాగి ఉంటాదన్నారు. పిల్లలు అడిగే అన్నింటిని నేడు తల్లితండ్రులు సమకూర్చుతున్నారన్నారు. తల్లితండ్రులు ఎన్ని కష్టనష్టాలకి ఓర్చి పిల్లల భవిష్యత్ ను ఉజ్వలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. తల్లితండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుని పిల్లలు బాగా చదువుకుని వారు ఎంచుకున్న రంగాలలో రాణించాలన్నారు. చిన్న తనం నుంచి కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని గొండు శంకర్ సూచించారు. ఫాదర్స్ డే వేడుకను పురస్కరించుకుని జోయ్ కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ లో చదువుతున్న చిన్నారుల బెస్ట్ ఫాదర్స్ కి అవార్డులను ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో జోయ్ కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ జామి స్రవంతి కిరణ్ ,ఉపాధ్యాయులు,సిబ్బందితో పాటు చిన్నారులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుని కళ్యాణం కమనీయం..



**పోలాకి, జూన్ 14, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం గంటపేట గ్రామంలో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా విశాఖ వేద పండితులు స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఆలయ ధర్మకర్త రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగ రాష్ట్ర అధ్యక్షులు, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఆధ్యాత్మిక స్వాగతం గంట పేట గ్రామం వెలసిలింది. అనంతరము స్వామివారి అన్న ప్రసాదమును పరిసర గ్రామాల వేలాది మంది భక్తులు స్వీకరించారు.

## " తల్లికి వందనం" పథకం అమలు తల్లిదండ్రుల ముఖాల్లో ఆనందం



**చింతపల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్:** తల్లికి వందనం పథకం విద్యార్థుల తల్లిదండ్రుల ముఖాల్లో ఆనందాన్ని నింపిందని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఆంద్రాబు లక్ష్మణ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా చదువుతున్న ప్రతి విద్యార్థి పేరిట విద్యార్థుల తల్లుల ఖాతాలలో తల్లికి వందనం నగదు జమ కావడంతో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రుల ముఖాలలో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. గత ప్రభుత్వం సంక్షేమం ముసుగు లో అభివృద్ధిని విస్మరిస్తే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి ఒకపక్క అభివృధి మరో పక్క సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేరు స్తుండడంతో రాష్ట్ర ప్రజానీకం ముఖాల్లో ఆనందం వెల్లివిరు స్తుందన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృధి, సంక్షే మం శూన్యం అన్నారు. వైకాపా ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహనరెడ్డి ఇద్దరు పిల్లల కు ఇస్తానని చెప్పి ఒక్కరికి మాత్రమే ఇచ్చిన సంద ర్భాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం బడికి వెళ్ళే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పేరిట ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కు తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న రోజులలో సూపర్ సిక్స్ లో హామీలను కూడా కూటమి ప్రభుత్వం త్వరలోనే నెరవేరు స్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని స్వాగతించాలని ప్రతిపక్ష పార్టీల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు..

## అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపు



**చింతపల్లి, జూన్ 14, మేజర్‌న్యూస్:** ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్లలో ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లి ప్రచారం చేయాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షు డు కురసా ఉమా మహేశ్వర రావు, పాడేరు శాసనసభ కన్వీనర్ కూడా కృష్ణారావు లు అన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ ఆధ్వర్యంలో చింతపల్లి వ్యవసాయ మార్కె ట్ యార్డ్ లో శనివారం వికషిత్ భారత్ సంకల్ప సభ, యోగా దినోత్సవం, శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధి కారం చేపట్టి 11 ఏళ్ళు పూర్తి కావడం చరిత్ర అన్నారు. 11 ఏళ్లలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను అమలుపరచి, బిజెపిని ప్రజలకు మరింత చేరువ చేసిన ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. రాబోవు రోజుల్లోనూ కేంద్రంలో బిజెపి సర్కారు మరిన్ని సంక్షేమ పథకాలను అమలుపరచేందుకు ప్రణాళి కలు సిద్ధం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి గిరిజన మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు బోనంగి బాల య్య పడాల్, కదుళ్ళ శ్రీనివాస రావు, పాడేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎమ్ మంగతల్లి, శ్రీను, సోమేశ్, లక్ష్మణరావు లతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాద మృతులకు నివాళులు..




**టెక్కలి, జూన్ 14, మేజర్‌న్యూస్:** అహ్మదాబాద్ లో గురువారం జరిగిన విమాన ప్రమాదంలో 265 మంది ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం అని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని స్థానిక ఇందిరా గాంధీ కూడాలి నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు వైకాపా శ్రేణులతో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమాన ప్రమాదంలో ఒక్కసారిగా 265 మంది మృతి చెందడం చాలా బాధాకరమని, ఈ విషాద సమయంలో వారి కుటుంబాలకు మనోధైర్యం కలగాలని కోరారు. ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం కొంత సమయం వైసీపీ నేతలతో కలిసి మానవహారం చేపట్టారు. ఈ ర్యాలీలో ఆయనతోపాటు ఎంపీపీలు, సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు వైసీపీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు సైబర్ నేరస్తులు అరెస్ట్



**శ్రీకాకుళం, జూన్ 14, మేజర్‌న్యూస్:** డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు సైబర్ నేరస్తులు ను ఒకటవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారని కేసు వివరాలు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో టౌన్ డీఎస్పీ సి.హెచ్ వివేకానంద వెల్లడించారు. కర్ణాటక రాష్ట్ర నికి చెందిన రుమన్ షరీఫ్, కేరళ రాష్ట్రానికి చెందిన నౌఫల షెరిన్ , నిజాముద్దీన్ చాక్ల సైబర్ నేరగాళ్లు ఆన్లైన్ ద్వారా ఆర్థికంగా పలుకుబడి ఉన్న డాక్టర్లు,వ్యాపారస్తులను,డబ్బులున్న వారిని టార్గెట్ చేసుకుని,వారి యొక్క ఫోన్ నెంబర్ లను తీసుకుని,వారికీ సిబిఐ నుంచి ఫోన్ చేస్తున్నట్లుగా నమ్మించి వారితో మీ యొక్క ఆధార్ కార్డు లతో ముడిపడి ఉన్న ఫోన్ నెంబర్ హ్యూమన్ ట్రాఫికింగ్, అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేయించండంతో ముడిపడి దాని యొక్క డబ్బులు మీ అకౌంట్ లో పడుతున్నాయని మీపై సి.బి.ఐ. వారు కేసు నమోదు చేసి ఉన్నారని, మీరు ముద్దాయిలు అవుతారని వారికి భయపెట్టి, ఆ భయాన్ని అవకాశంగా మార్చుకుని, సుప్రీం కోర్ట్ లో మీ తరపున కొంత సొమ్ములు డిపాజిట్ చేస్తే వారి అరెస్ట్ ప్రస్తుతానికి ఆగుతుందని వాళ్ళని నమ్మించి, వారి వద్ద నుంచి వారియొక్క అకౌంట్ల సమాచారంను తీసుకుని, ముద్దాయిలు తప్పుడు అకౌంట్లను తయారు చేసి, బాధితుని యొక్క స్వంత రాష్ట్రానికి ఆ అకౌంట్ ను ట్రాన్స్ఫర్ చేసి, అందులో మీ అకౌంట్లో ఉన్న మొత్తం నగదును మా అకౌంట్ లో డిపాజిట్ చేస్తే మేము జెన్యూనిటీ వెరిఫికేషన్ చేస్తామని, అది జెన్యూన్ అని తేలితే మీ డబ్బులను తిరిగి ఇచ్చేస్తామని నమ్మించి, వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో సొమ్ములను డిపాజిట్ చేయించిన పిదప, అప్పటికే వారు తయారు చేసిన తప్పుడు అకౌంట్లనందు ఆ సొమ్ములను ట్రాన్స్ఫర్ చేసుకుని అచ్చటనుండి వివిద అకౌంట్ లలోకి పంపించి, విత్ డ్రా చేసి ముందుగా అనుకున్న ప్రకారం వాటాలు పంచుకుంటారు. ఈ విధంగా వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో నమోదు కాబడిన కేసులో ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడమైనది అని డిఎస్పీ తెలిపారు. కేసు నందు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని, చాకచక్యంగా వ్యవహరించి, డిఎస్పీ వివేకానంద పర్యవేక్షణలో ప్రతిభ కనబరిచిన కే.పైడపునాయుడు, సర్కిల్ ఇన్స్పెక్టర్, శ్రీకాకుళం రురల్ సర్కిల్,ఎస్సైలు ఎం. హరికృష్ణ,రాజేష్ మరియు సిబ్బంది అయినా ఈశ్వర రావు, రమణ, ధనలక్ష్మి లను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## కూటమి ఏడాది పాలన వైఫల్యం పై పుస్తకావిష్కరణ



**నరసన్నపేట, జూన్ 14, మేజర్‌న్యూస్:** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్ఆర్‌సీపీ పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం.జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు జిల్లా నాయకులతో కలిసి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు . నియోజకవర్గ సమన్వయకర్తలు ,జిల్లా కార్యవర్గ సభ్యులు ,జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు, ఎంపీపీలు , జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, హాజరు కావలసిందిగా వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటన విడుదల చేశారు.

## దారి మళ్లించిన నిధులను పంచాయతీలకు జమ చేయాలి

### అరకులోయ ఎమ్మెల్యే రేగం డిమాండ్



**అరకులోయ, జూన్ 14, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను గ్రామపంచాయతీల ఖాతాల్లోకి వెంటనే జమ చేయాలని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల అవసరాల కోసం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను తల్లికి వందనం పథకానికి మళ్ళించడం తగదని విమర్శించారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 446.49 కోట్ల రూపాయలను నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించి విడుదల చేసిందని,అయితే ఆ నిధులు ఇంతవరకు గ్రామపంచాయతీల ఖాతాల్లోకి జమ కాలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. గ్రామాల్లో రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, రక్షిత మంచినీటి పథకాల ఏర్పాటు,పారిశుద్ధ్య పనులు తదితరవంటి కార్యక్రమాలు చేపట్టేందుకుగాను కేంద్రం విడుదల చేసిన నిధులను కూటమి ప్రభుత్వం తన సొంత పథకం అమలు చేసేందుకు దారి మళ్లించడం సమంజసం కాదన్నారు.ప్రజోపయోగకర పనులకు వెచ్చించాల్సిన ఈ నిధులను దుర్వినియోగం చేయడం పై ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నిధులు దారి మళ్లిస్తున్నారని గగ్గోలు పెట్టిన కూటమి ప్రభుత్వ నాయకులు ఇప్పుడు చేస్తున్నదేమిటో ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై పుస్తకావిష్కరణ కార్యక్రమం చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఈనెల 15వ తేదీ ఆదివారం పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై నిర్వహిస్తున్న పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన జెడ్పీటీసీలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు,పంచాయతీ సర్పంచులు,పార్టీలో వివిధ హెూదాల్లో ఉన్న పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలని శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం కోరారు.అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గిరిజన బాధితుడు పాంగి.సంజీవ్ ను ఎమ్మెల్యే పరామర్శించి వైద్య సేవలు అందుతున్న తీరుపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మిడి. అశోక్,స్వాబి.రామ్మూర్తి, విజయ్ కుమార్,రామ్, బోయి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రారంభమైన విద్యార్థులకు అందుబాటులోకి రాని ఎస్సీ హాస్టల్ భవనం





**లక్కవరపుకోట, జూన్ 14 (మేజర్ న్యూస్):** ఎల్కో కోట మండల కేంద్రంలో గల ఎస్సీ బాలురు వసతి గృహం మరమ్మతులు గుత్తే దారు పాఠశాల ప్రారంభమైనా ఇంకా మరమ్మత్తు పనులు కొనసాగిస్తూ ఉండడంతో హాస్టల్ కి వచ్చే విద్యార్థులు అయోమయ పరిస్థితిలో ఉన్నారు 16 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టాలని చెప్పి గుత్తేదారుకు పనులు అప్పగించగా నిర్ణీత సమయంలో ఆ పనులు పూర్తి చేయకపోగా చేసిన పనుల్లో ఎక్కడ నాణ్యత కనిపించకపోవడం అలాగే పనులు పూర్తిగా పూర్తి చేయకపోవడంతో సుదూర గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఎక్కడ ఉండాలో తెలియక ఇప్పటికీ పాఠశాలకు రావడం లేదు జూన్ 12న పాఠశాల తెరుచుకుంటాయని అని తెలిసినప్పటికీ కూడా గుత్తేదారు హాస్టల్ మరమత్తు పనులు చేయడంలో అలసత్వం వహించడం పట్ల హాస్టల్ విద్యార్థులు తల్లిదండ్రులు అలాగే అధికారులు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికీ డైనింగ్ హాల్ గాని బాత్రూములు గాని సిద్ధం చేయలేదు ఒకవేళ విద్యార్థులు వచ్చిన ఈ పరిస్థితుల్లో ఎక్కడ భోజనం చేయాలి ? ఏ విధంగా కాల కృత్యాలు తీర్చుకోవాలి అనేది పెద్ద ప్రన్న ఇదే గుత్తేదారు ఎల్ కోట ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణం పనులు చేపట్టి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ పూర్తిగా భవన నిర్మాణం చేయకుండా హాస్పటల్ ను అందుబాటులోకి తీసుకు రాకుండా అలసత్వం వహిస్తున్నాడు ఇదే గుత్తేదారుకు మళ్ళీ హాస్టల్ మరమ్మత్తులు పనులు ఎందుకు అధికారులు ఏ ప్రాతిపదికన ఇలాంటి వ్యక్తికి పనులు ఇస్తున్నారు అనేది సమాధానం చెప్పాల్సి ఉంటుంది ఇప్పటికైనా పనులు ఇచ్చేటప్పుడు గుత్తేదారి యొక్క పూర్వ అనుభవాన్ని పనితీరును పరిగణలోకి తీసుకొని పనులు ఇవ్వాలని పలువురు సూచిస్తున్నారు హాస్టల్ భవన నిర్మాణం పనులపై గుత్తేదారులు సందర్భాల్లో విలేకరులు ప్రశ్నించుగా బిల్లులు రాలేదనే విషయాన్ని మాత్రమే చెబుతున్నారు ఇలా కారణం ఏదైనా ప్రజాధనాన్ని వృధా చేసేవారికి నాణ్యత లోపంతో పనులు చేసే వారికి పనులు ఇవ్వవద్దని ప్రజలు సూచిస్తున్నారు వెంటనే మరమ్మతులు పని చేసి హాస్టల్లో విద్యార్థులకు అందుబాటులో తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ విషయంపై హాస్టల్ వార్డెన్ గౌరి నాయుడు ను వివరణ అడగ్గా గుట్టేదానికి పనులు ఇచ్చే ముందే పాఠశాల ప్రారంభానికి ముందే మొత్తం పనులన్నీ పూర్తి చేయాలని అంగీకార పత్రంతో పనులు అప్పగించడం జరిగిందని అయితే అలసత్వం వహించాడని దీనిపై ఉన్నతాధికారులకు తెలియజేశానని వార్డెన్ అన్నారు పనులు వేగవంతం చేసేలా ఒత్తిడి చేస్తున్నానని తెలిపారు లక్షల ఖర్చు చేసి హడావిడిగా పనులు చేస్తే అందులో ఏమాత్రం నాణ్యత ఉండదని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఆరోగ్యం కోసమే యోగ



**దత్తిరాజేరు, జూన్ 14 (మేజర్ న్యూస్):** రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసమే యోగా కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలో పెదమానాపురం గ్రామంలో నిర్వహించిన యోగ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగా మాసం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై యోగా కార్యక్రమాలు నిర్వహించి దైనందిన జీవితంలో యోగ దినచర్య కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీ లో సి సి కెమెరా లు ఏర్పాటు



**బొబ్బిలి, జూన్ 14, మేజర్న్యూస్:** బొబ్బిలి లోని ఇందిరమ్మ కాలనీ లో శనివారం పట్టణ సిఐ కె సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సి సి కెమెరా లు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మేరకు బొబ్బిలి పోలీస్ వారికీ ఇందిరమ్మ కాలనీ లో ఉన్న ప్రజలు ధన్యవాదములు తెలిపారు. ఇటీవల బొబ్బిలి ఇందిరమ్మ కాలనీ పరిస్థితి లు తెలుసుకొని అనేక దొంగ తనాలు, పెట్రోల్ దొంగతనం జరిగాయి. దీంతో సిఐ చొరవ తీసుకుని దొంగ తనాలు అరికట్టే విద సి. సి కెమెరాలు ఏర్పాటు చేసిన పోలీస్ డిపార్ట్మెంట్ సీఐ సతీష్ కుమార్ కి మరియు సిబ్బంది హరి కి, రామారావు లకు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు సమాచార, గృహనిర్మాణ శాఖల మంత్రి పార్థసారథి రాక



**విశాఖపట్నం, జూన్ 14 మేజర్న్యూస్:** రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి ఆదివారం నగరానికి వస్తున్నారు. మంత్రి ఆరోజు సాయంత్రం నగరానికి చేరుకొని సోమవారం నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## తాసిల్దార్ కలిసిన పుష్ప గుచ్ఛం అందించిన డీలర్ జిల్లాసంఘం అధ్యక్షులు రామారావు



**రామభద్రపురం, జూన్ 14 (మేజర్ న్యూస్):** మండల రెవెన్యూ తాసిల్దార్ గా నియమితులైన ఆజు రఫీ జాన్. ను జిల్లా డీలర్స్ సంఘ అధ్యక్షులు చొక్కోపు రామారావు మరియు మండలంలో ఉన్న డీలర్ అందరూ తాసిల్దార్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించఅభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లకు ఉన్న సమస్యలు పరిష్కారానికి తనంత కృషి చేస్తానని ఆయన అన్నారు ప్రభుత్వం నిర్దేశించిన టైం ఉదయం 8 గంటల నుండి 12:00 వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటలువరకు షాపులు తెరి సి ఉండాలని ఆయన సూచించారు వికలాంగులు వృద్ధులు ఇంటికి వెళ్లి రేషన్ ఇవ్వాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డీలర్లు నడిపిల్లి వెంకటరమణ పూడి సత్యనారాయణ మీసాల రాజనాయుడు రామకృష్ణ జగన ప్రసాదు తాడ్డి రామకృష్ణ గంగరాజు పాల్గొన్నారు

## 20 కేజీల గంజాయి స్వాధీనం



**రామభద్రపురం, జూన్ 14 (మేజర్ న్యూస్):**మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ వద్ద శనివారం సాయంత్రం ఎస్ఐ వెలమల ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా గంజాయితో ద్విచక్రవానంపై వస్తున్న ఇద్దరు యువకులు పోలీసులను చూసి వాహనం విడిచిపెట్టి వెళ్లిపోయారు ఈ వాహనం నుంచి తనిఖీ చేయగా డిక్కీలో 20 కేజీల గంజాయి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. అయితే పారిపోతున్న యువకులను వెంటాడినప్పటికీ వారు తప్పించుకుపోయారు. దీంతో పోలీసులు గంజాయి, వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ ఆర్. అప్పారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అయితే ఈ వాహనం ఎక్కడి నుంచి వస్తున్నది అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ముందస్తు సమాచారం వే ఎరకే ఈ వాహనాల తనిఖీ చేపట్టినట్టు తెలిపారు.

## ఆర్కిటెక్చర్, ఇంటీరియర్స్ ఎగ్జిబిషన్ సందర్శించిన గంటా



**మధురవాడ, జూన్ 14 మేజర్న్యూస్:** నిర్మాణ రంగంలో ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్ లకు ప్రముఖమైన స్థానముందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. వైజాగ్ కన్వెన్షన్ లో సదరన్ సినర్జీ పేరుతో ఏర్పాటు చేసిన ఆర్కిటెక్చర్ – ఇంటీరియర్ – బిల్డింగ్ మెటీరియల్ ఎగ్జిబిషన్ ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకప్పుడు లగ్జరీగా భావించే ఖరీదైన ఆర్కిటెక్చర్, ఇంటీరియర్స్ ఇప్పుడు అవసరంగా మారాయని, విల్లాలు.. ఫ్లాట్లు.. ఇళ్ల.. ఖరీదును తలదన్నేలా వీటికి ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. వెస్టర్న్, ఇటాలియన్, అరబ్.. అంటూ అనేక రకాల ఆర్కిటెక్చర్ మోడల్స్ అందుబాటులోకి వచ్చాయన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఆర్కిటెక్చర్, ఇంటీరియల్స్ వ్యాపారం పరిశ్రమ స్థాయికి ఎదిగిందని తెలిపారు. ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ఉంచిన అధునాతన మోడల్స్ బాగున్నాయని ప్రశంసించారు.